



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 28 జూన్ 2025 పేజీలు 11


6 కోట్లతో పర్యాటకులకు

## త్రాగునీటి వసతి



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 27): అనంతగిరి స్వదేశీ దర్శన్ ప్రాజెక్టులో భాగంగా అనంతగిరి గుట్టపై పర్యాటకులకు త్రాగునీటి వసతి కల్పించడానికి రూ. 6 కోట్లతో నూతన త్రాగునీటి సరఫరా పథకంనకు వికారాబాద్ పురపాలక సంఘం పరిధిలోని కద్చర్ల గుట్టపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శంకుస్థాపన చేశారు. అనంతరం వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ మండలానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో మున్సిపాలిటీ అభివృద్ధి

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 27): షాద్‌నగర్ మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని, ప్రజలకు ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్నా వెంటనే అధికారులకు తెలియజేసి పరిష్కారం పొందాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలో గల 15, 21 వార్డులలో రు.25 లక్షల నిధులతో ఏర్పాటు చేయబోయే సిసి రోడ్డు పనులకు ఆయన భూమిపూజ నిర్వహించారు. మిగతా 2లో



## దుకాణ సముదాయాలను ప్రారంభించిన ఎమ్మెల్యేలు

- మునిసిపాలిటీ అభివృద్ధికి రూ. 10 కోట్లు మంజూరు
- గత పాలకుల హయాంలో అభివృద్ధికి నోచుకోని ఆమనగల్లు
- మార్కెట్ యార్డ్‌లో మౌలిక వసతులు కల్పనకు కృషి- ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 27) : ఆమనగల్లు మునిసిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో మార్కెట్ కమిటీ నిధుల నుండి రూ, 65 లక్షలతో నిర్మించిన 8 కమర్షియల్ దుకాణ సముదాయాలను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గీత నరసింహ, మార్కెట్ కమిటీ పాలకవర్గంతో కలిసి ఎమ్మెల్యేలు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ. ఆమనగల్లు నాలుగు మండలాల కూడలి అయిన దురదృష్టవశాత్తు అభివృద్ధికి నోచుకోలేదని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు గత పాలకుల హయాంలో అభివృద్ధికి నోచుకోని అన్ని ప్రాంతాలను యుద్ధ ప్రాతిపాదికన అభివృద్ధి చేయాలని ఆ దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. మిగతా 2లో

## మీర్జాపూర్ రోడ్డు పనులను ప్రారంభించాలి

### ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్ శ్రీధర్

3 లో



## హద్దులు చూపించండి... తప్పుడు కేసులు ఎత్తేయండి

- రాంపల్లి దాయర రైతుల ఆవేదన - జవహర్‌లాల్ నెహ్రూ మిషన్ కాలనీలో అక్రమాలపై ఆరోపణలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 27): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కీసర మండలంలోని రాంపల్లి దాయర గ్రామ రైతులు తమ పట్టా భూములకు హద్దులు ఖరారు చేయాలని కోరుతూ.... మిగతా 3లో

## స్థానికంలో మెజార్టీ సర్పంచ్, ఎంపిటిసి స్థానాలకై కాంగ్రెస్ వ్యూహరచన

- రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు పార్లమెంట్ సెగ్మెంట్, అసెంబ్లీ సెగ్మెంట్‌ల్లోనూ కాంగ్రెస్‌కు చెందిన ఎంపి, ఎమ్మెల్యేలు ఉండడం కలిసొస్తుందని కాంగ్రెస్ శ్రేణులు, ఆశావాహుల్లో ధీమా
- గత ఎన్నికల్లో మొత్తం 33 జి.పిల్లో 4ఏకగ్రీవ జి.పిలతో కలుపుకొని 18 బిఆర్ఎస్, 13 కాంగ్రెస్, ఒక జిపిలో బిజెపికి చెందిన, మరో జి.పిలో స్వతంత్ర అభ్యర్థి సర్పంచ్‌లు గెలుపొందారు.
- ప్రభుత్వ సంక్షేమ పథకాలే స్థానికంలో తమ గెలుపుకు సోపానాలన్న ధీమాలో మండలంలోని అన్ని జి.పిల్లో పాగా వేసేందుకు అధికార కాంగ్రెస్ వ్యూహరచన



సర్పంచ్ బరిలో నిలువాలనుకుంటున్న కాంగ్రెస్ మద్దతు ఆశావాహులు

2 లో



సర్పంచ్ బరికి బిఆర్ఎస్ ఆశావాహులు

# స్థానికంలో మెజార్టీ సర్పంచ్, ఎంపిటిసి స్థానాలకై కాంగ్రెస్ వ్యూహరచన

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 27): 2019 జనవరి 25న జరిగిన గ్రామ పంచాయతి ఎన్నికల్లో సర్పంచ్‌లుగా, వార్డుసభ్యులుగా గెలుపొందిన వారి పదవీకాలం 2024 ఫిబ్రవరి2తో ముగిసిపోవడంతో సుమారు 17 నెలల కాలంగా తెలంగాణలో ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామ పంచాయతిలు కొనసాగు తున్నాయి. ఈ క్రమంలో రాబోవు 90రోజుల్లోగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలంటూ ఇటీవలే హైకోర్టు తీర్పు వెలువ రిండంతో స్థానిక ఎన్నికలు నిర్వా హించేందుకు అటు ఎన్నికల సంఘం ఇటు రాష్ట్రప్రభుత్వం సిద్ధ మవుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రిజర్వేషన్లు ఎలా వచ్చినా మాడ్గుల మండలంలో కొత్తగా ఏర్పాటుకాబడ్డ కొర్రతాండ జి.పితో కలుపుకొని మొత్తం 34 గ్రామపంచాయతిలను కైవసం చేసుకోవడానికి అధికార కాంగ్రెస్ వ్యూహరచనలో నిమగ్నమైనట్లు సమాచారం. గత ఎన్నికల సమయంలో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో పాటు నాగర్‌కర్నూల్ పార్లమెంట్, కల్వకుర్తి అసెంబ్లీ సెగ్మెంట్‌ల్లోనూ బిఆర్ఎస్ ఎంపి, ఎమ్మెల్యేలు ఉండగా మాడ్గుల మండలంలోని అప్పటి 33జి.పిలకు గాను 4గ్రామపంచాయతిలు ఏకగ్రీవం కాగా 29 గ్రామపంచాయతిలు, 262 వార్డులకు నిర్వహించిన ఎన్నికల్లో ఏకగ్రీవాలతో కలుపుకొని 18 టీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులు, 13 గ్రామపంచాయతిలను కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు కైవసం చేసుకోగా ఒక గ్రామపంచాయతిలో బీజేపి మద్దతు అభ్యర్థినీ, మరో గ్రామపంచాయతిలో స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో పాటు నాగర్‌కర్నూల్ పార్లమెంట్, కల్వకుర్తి అసెంబ్లీ సెగ్మెంట్‌ల్లోనూ ఆ పార్టీకి చెందిన ఎంపి, ఎమ్మెల్యేలు ఉండడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమ గెలుపుకు సోపానాలుగా మారుతాయని కాంగ్రెస్ శ్రేణులు, స్థానిక ఎన్నికల బరిలో నిలువాలనుకుంటున్న ఆశావాహులు ధీమా వ్యక్తం చేస్తుండగా సంక్షేమ పథకాలే కాదు స్థానికంగా అభ్యర్థుల సమర్థతత, పనితీరును ప్రజలు పరిగణలోకి తీసుకుంటారని ఇతర పార్టీలకు చెందిన ఆశావాహులు పేర్కొంటున్నారు.

మండల వ్యాప్తంగా సర్పంచ్ బరిలోని ఆశావాహులు గ్రామపంచాయతి ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ లభించి గత ఎన్నికల్లో బిసి (మహిళ)కు రిజర్వ్ కాబడ్డ అందుగులలో ఈ దఫా బిసి జనరల్‌కు రిజర్వ్ అయితే కాంగ్రెస్ మద్దతులో మాజీ సర్పంచ్ భర్త అందుగుల జయలక్ష్మిరాజు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పుల శేఖర్‌గౌడ్‌తో పాటు సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్‌లు సర్పంచ్ బరికి సిద్ధంగా వున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా గత ఎన్నికల్లో జనరల్ (మహిళ)కు రిజర్వ్ కాబడ్డ అవురుపల్లి ఈ దఫా బిసికి రిజర్వ్ అయితే గౌడసంఘం మండల అధ్యక్షులు గౌని నర్సింహ్మగౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ బాలమోని వెంకటయ్యగౌడ్‌లు కాంగ్రెస్ మద్ధతుతో సర్పంచ్ బరిలో ఉండాలనుకుంటున్నట్లు తెలిసింది. అదేవిధంగా గత ఎన్నికల్లో ఎస్సీ (మహిళ)కు రిజర్వ్ కాబడ్డ అప్పారెడ్డిపల్లి ఈ దఫా ఎస్సీ జనరల్‌కు రిజర్వ్ అయితే బరిలో నిలిచేందుకు కాంగ్రెస్ సీనియర్‌నేత పల్లేటి యాదయ్య ఉద్యుక్తులవుతున్నట్లు, గత ఎన్నికల్లో ఎస్సీ (జనరల్)కు రిజర్వ్ కాబడ్డ ఆర్కపల్లి జి.పి ఈ దఫా జనరల్‌కు రిజర్వ్ అయితే యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థిగా నిలిచేందుకు ఏర్పాట్లుచేసుకుంటున్నట్లు తెలిసింది.

గత ఎన్నికల్లో ఎస్సీ (జనరల్)కు రిజర్వ్ కాబడ్డ బ్రాహ్మణపల్లిలో కాంగ్రెస్ మద్ధతుతో మరోమారు బరిలో నిలిచేందుకు మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.గత ఎన్నికల్లో జనరల్‌కు రిజర్వ్ అయిన చంద్రాయన్‌పల్లిలో కాంగ్రెస్ మద్ధతుతో మాజీ ఉపసర్పంచ్ బరిలో నిలువనున్నట్లు, అదేవిధంగా గత ఎన్నికల్లో బిసి మహిళకు రిజర్వ్ కాబడ్డ దొడ్లపహాడ్ జి.పిలో ఈ దఫా బిసి జనరల్‌కు రిజర్వ్ అయితే బరిలో నిలిచేందుకు కాంగ్రెస్‌కు చెందిన మాజీ వార్డుసభ్యులు ఏదుల మల్లేష్‌గౌడ్, బిజెపి మద్ధతులో కిసాన్‌మోర్చా మండల అధ్యక్షులు గజ్జ నిరంజన్‌గౌడ్, జిల్లా కార్య వర్గసభ్యులు ఓర్సు శంకర్‌లు బరిలో నిలువాలనుకుంటున్నట్లు, బిఆర్ఎస్ నుండి ఉడుతల పెద్దయ్యగౌడ్, రమేష్ గౌడ్‌లు సర్పంచ్ బరిలో ఉండాల నుకుంటున్నట్లు సమాచారం.

గత ఎన్నికల్లో బిసి మహిళకు రిజర్వ్ కాబడ్డ ఫిరోజ్‌నగర్ (పేట) దఫా బిసి జనరల్‌కు రిజర్వ్ అయితే కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూకుట్ల జంగయ్య, గోసుల వెంకటేష్ యాదవ్‌లు కాంగ్రెస్ మద్ధతుతో, బిజెపి నుండి కడారి జంగయ్య యాదవ్‌లు బరిలో నిలువాలను కుంటున్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో ఎస్సీ (మహిళ)కు రిజర్వ్ కాబడ్డ గిరికొత్తపల్లిలో ఈ దఫా ఎస్సీ జనరల్‌కు రిజర్వ్ అయితే బిఆర్ఎస్ నుండి ఆపార్టీ సీనియర్ నాయకులు ఆదిమల్ల శ్రీనివాస్, బిసికి రిజర్వ్ అయితే బండారు బ్రహ్మంగౌడ్‌లు సర్పంచ్ బరిలో ఉండనున్నట్లు సమాచారం. గత ఎన్నికల్లో జనరల్ మహిళకు రిజర్వ్ కాబడ్డ ఇర్విన్ గ్రామపంచాయతిఈ దఫా బిసి జనరల్‌కు రిజర్వ్ అయితే కాంగ్రెస్ మద్ధతుతో యూత్ కాంగ్రెస్ అసెంబ్లి అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, బిఆర్ఎస్ నుండి ఆ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వార్డుసభ్యులు రాజమోని జంగయ్యయాదవ్ సర్పంచ్ బరిలో ఉండేందుకు ఉద్యుక్తులవుతున్నట్లు తెలిసింది. గత ఎన్నికల్లో ఎస్టీ (జనరల్)కు రిజర్వ్ కాబడ్డ జర్పులతాండలో దఫా బిఆర్ఎస్ నుండి ఆ పార్టీ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు జర్పుల విజయ్‌కుమార్‌నాయక్, కాంగ్రెస్ నుండి లక్యానాయక్‌లు సర్పంచ్ బరిలో ఉండాలనుకుంటున్నట్లు,

గత ఎన్నికల్లో జనరల్ మహిళకు రిజర్వ్ కాబడ్డ కొత్త బ్రాహ్మణపల్లిలో ఈ దఫా జనరల్‌కు రిజర్వ్ అయితే బరిలో నిలిచేందుకు మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి కాంగ్రెస్ మద్ధతుతో బరిలో నిలువాల నుకుంటున్నట్లు తెలిసింది.

అదేవిధంగా గతంలో జనరల్‌కు రిజర్వ్ కాబడ్డ మాడ్గుల గ్రామపంచాయతి ఈ దఫా ఎస్సీ జనరల్‌కు రిజర్వ్ అయితే కాంగ్రెస్ మద్ధతుతో మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, జనరల్‌కు రిజర్వ్ అయితే కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని శరత్‌రెడ్డి, బిసికి రిజర్వ్ అయితే మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి ముదెంటి దేవయ్యగౌడ్‌లతో పాటు మరికొంతమంది బరిలో నిలిచేందుకు ఉత్సాహం చూపుతున్నట్లు తెలిసింది. అదేవిధంగా బిసికి రిజర్వ్ అయితే బిఆర్ఎస్ మద్ధతుతో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షులు, విజయ డైరీ మాజీ చైర్మన్ జెల్ల యాదయ్యగౌడ్ సర్పంచ్ బరిలో నిలిచేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. నర్సాయపల్లి గ్రామపంచాయతి బిసి (మహిళ)కు రిజర్వ్ అయితే కాంగ్రెస్ సీనియర్ నేత, మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్ సతీమణి కొత్త జ్యోతి కాంగ్రెస్ మద్ధతుతో సర్పంచ్ బరిలో నిలువనున్నట్లు ప్రచారం సాగుతోంది.గత ఎన్నికల్లో జనరల్ మహిళకు రిజర్వ్ కాబడ్డ నల్లజెర్వు జి. పి ఈ దఫా బిసి జనరల్‌కు రిజర్వ్ అయితే కాంగ్రెస్ మద్ధతుతో బరిలో నిలిచేందుకు కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి నవీన్‌గౌడ్‌తో పాటు మరికొందరు సిద్ధమవుతున్నట్లు ,గత ఎన్నికల్లో జనరల్‌కు రిజర్వ్ అయిన నర్సంపల్లి జిపి ఈ దఫా ఎస్టీ జనరల్‌కు రిజర్వ్ అయితే బరిలో నిలిచేందుకు కాంగ్రెస్ నాయకులు నేనావత్ బాలునాయక్ సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

గత ఎన్నికల్లో జనరల్‌కు రిజర్వ్ అయిన నాగిల్ల గ్రామ పంచాయతి ఈ దఫా బిసిలకు రిజర్వ్ అయితే బిఆర్ఎస్ నుండి బరిలో నిలిచేందుకు ఆ పార్టీ మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి పాలకూర్ల రాజుగౌడ్, జనరల్‌కు రిజర్వ్ అయితే కాంగ్రెస్ మద్ధతుతో మాజీ సర్పంచ్ బొజ్జ నరేందర్‌రెడ్డి, బొజ్జ జక్పాల్‌రెడ్డిల పేర్లు బరిలో నిలువనున్నట్లు వినిపిస్తున్నాయి. అదేవిధంగా గత ఎన్నికల్లో బిసి జనరల్‌కు రిజర్వ్ కాబడ్డ సుద్ధపల్లి జి.పి ఈ దఫా ఎస్సీ జనరల్‌కు రిజర్వ్ అయితే మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మ, బీసి జనరల్‌కు రిజర్వ్ అయితే బిఆర్ఎస్ నుండి ఆ పార్టీ గ్రామాధ్యక్షులు కొప్పుల శివకుమార్‌గౌడ్, అదే పార్టీకి చెందిన కొప్పుల శ్రీరాములుగౌడ్‌ల పేర్లు వినిపిస్తున్నాయి. అదేవిధంగా గత ఎన్నికల్లో ఎస్టీ (మహిళ)కు రిజర్వ్ కాబడ్డ గుడితాండ దఫా ఎస్టీ జనరల్‌కు రిజర్వ్ అయితే కాంగ్రెస్ మద్ధతుతో బరిలో నిలిచేందుకు కాంగ్రెస్ నాయకులు కాట్రావత్ సురేష్‌నాయక్ పేరు వినిపిస్తుండగా గత ఎన్నికల్లో ఎస్టీ జనరల్‌కు రిజర్వ్ కాబడ్డ పల్గుతాండలో ఈ దఫా అదే రిజర్వేషన్ కొనసాగితే కాంగ్రెస్ మద్ధతుతో బరిలో నిలిచేందుకు పడమటితాండకు చెందిన కాంగ్రెస్ నాయకులు జఠావత్ లాలునాయక్, పల్గుతాండకు చెందిన మరికొందరి పేర్లు వినిపిస్తుండగా బిఆర్ఎస్ నుండి మాజీ సర్పంచ్ మేరావత్ వసు రాం నాయక్ బరిలో నిలువవచ్చన్న ప్రచారం సాగుతోంది. అదేవిధంగా రాబోవు స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ లుగా గెలుపొంది మం డలంలోని కొల్కులపల్లి, కలకొండ, కూభ్యతాండ, సంద్రాల్ల గడ్డ తాండ , రాందుగ్యాల, అంతంపేట, జయ రాంతాండ, పకీర తాండ తదితర జి.పిల్లో పాగా వేసేం దుకు అధికార కాంగ్రెస్ ప్రణా ళికలు రూపొం దిస్తు న్నట్లు తెలు స్తోంది. ఏది ఏమైనా హైకోర్టు తీర్పు నేపథ్యంలో మాడ్గుల మండలంలోని అన్ని గ్రామ పంచాయతిలలో సర్పంచ్ ఎన్నికల హడావుడి మొదలైంది.

# దుకాణ సముదాయాలను ప్రారంభించిన ఎమ్మెల్యేలు



**మొదటిపేజీ తరువాయి...** రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడి న తర్వాత నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పరచాలని ఉద్దేశంతో ముందుకు సాగుతున్నట్లు ఆయన వివరించారు. మునిసిపాలిటీ అభివృద్ధికి పది కోట్ల రూపాయలు మంజూరు చేయించి టెండర్ ప్రక్రియ పూర్తి అయ్యిందని సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, ప్రారంభించనున్నట్లు ఆయన వివరించారు, అదేవిధంగా అదనంగా మరో 15 కోట్ల రూపాయలకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. రైతుల కోరిక మేరకు అన్ని విధాలుగా ఈ ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏది అడిగినా కాదనకుండా పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం శరవేగంగా జరుగుతుందని మరికొన్ని నెలల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని వివరించారు మార్కెట్ యార్డ్ ఆవరణలో ఉన్న చెట్లతో రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆరబెట్టుకోలేక వర్షాకాలంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని సంబంధిత శాఖ అధికారులు చెట్లను తొలగించి వేరే చోట నాటిచ్చి రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని, సీసీ రోడ్ల నిర్మాణం సరిగా లేకపోవడంతో నీరు నిలిచి రైతులు తీసుకువచ్చిన ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిసి రోడ్ల నిర్మాణం చేపట్టి రైతుల ఇబ్బందులను తొలగిస్తానని ఆయన గుర్తు చేశారు. రాబోవు వర్షాకాలంలో ఆమనగల్ ప్రాంతానికి మూడు వేల ఎకరాలకు సాగునీరు రానున్నట్లు తెలిపారు అదేవిధంగా నియోజకవర్గంలోని వివిధ మండలాలలో 34000 ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు, గత ప్రభుత్వం డి82 కాల్వ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా రైతులను ఇబ్బందుల గురిచేసిందని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకుందని చెప్పారు.గతంలో కూడా ఎన్నికల ముందు, ఎన్నికల తరువాత నియోజకవర్గంలో పర్యటించిన క్రమంలో నా దృష్టికి వచ్చిన అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్తు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశానని తెలిపారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అధికార యంత్రాంగం కలిసికట్టుగా ముందుకు వెళ్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అట్టడుగు వర్గాలకు అండగా ఉండాలని అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని తెలిపారు. ఆమనగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి త్వరలో పనులు ప్రారంభించే విధంగా చూస్తానని అన్నారు. చిన్న మున్సిపాలిటీ అయిన అర్హులైన వారందరికీ అనుకున్న దానికంటే ఎక్కువగానే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి ప్రజల్లో మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం, రైతు ప్రభుత్వం అని చెప్పడానికి అనేక నిదర్శనాలు ఉన్నాయని ఎమ్మెల్యే చెప్పారు, ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా ప్రభుత్వం రైతు రుణమాఫీ సబ్సిడీ విత్తనాలు ,రైతు భరోసా ,ఎరువులు, పంట నష్టం పరిహారం తోపాటు రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు చేపట్టడం జరిగిందని తెలిపారు, మాట తప్పం మడమతిప్పం అనే నినాదంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మాజీ జెడ్పి వైస్ చైర్మన్ బాలాజీసింగ్, పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ , తలకొండపల్లి పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మంగ్లీ రాములు, గుర్రం కేశవులు,ఎగిరిశెట్టి సత్యం, నిట్ట నారాయణ, వసుపుల శ్రీశైలం, మా నయ్య, జగన్, కాలే మల్లయ్య, ఖాదర్ ,శ్రీనివాస్ రెడ్డి ,అంజన్ రెడ్డి ,జగన్ , శ్రీకాంత్ ,డేవిడ్ ,ఫరీద్ ,పరమేష్, మహేష్ ,అంజాద్ , కండె రంగయ్య, యాదయ్య గౌడ్, సుమన్, కరీం, ఖలీల్, పరమేష్, ఫరీద్, అలీమ్, రఫీ, సత్యం, సురేష్, షాబుద్దీన్, ధనుంజయ, రాజు, ప్రసాద్, సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్ఐ వెంకటేష్, మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ యార్డు సిబ్బంది పాల్గొన్నారు.



# అన్ని రంగాల్లో మున్సిపాలిటీ అభివృద్ధి

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా రాజకీయాలకు మున్సిపాలిటీ అబివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయిందన్నారు. రాజకీయాలే లక్ష్యంగా మున్సిపాలిటీ ప్రజలను ఇబ్బందులకు గురిచేసి పైశాచిక ఆనందం పొందారని మండి పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఎన్నికలకు ముందు, ఆ తరువాత తాను పర్యటించిన కాలనీలలో గుర్తించిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని అన్నారు. అధికార యంత్రాంగం కూడా ప్రజలకు స్పందిస్తూ సేవలందించడానికి సిద్దంగా ఉందన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సునీత, మార్కెట్‌కమిటీ వైస్ చైర్మెన్ బాబర్‌అలీఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ అగ్గనూరి విశ్వం, నాయకులు అగ్గనూరి బస్వం, జమ్మద్‌ఖాన్, ఇబ్రాహిం, రాజేందర్ రెడ్డి, అందె మోహన్, మహబూబా బేగం, ప్రవీన్, మురళిమోహన్ (అప్పి), మన్నెరవి, జగదీశ్, వాసు, యాదయ్య, బచ్చలి నరేశ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# హద్దులు చూపించండి... తప్పుడు కేసులు ఎత్తేయండి

మొదటిపేజీ తరువాయి... నెలలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తామే నష్టపోతున్నా... ప్రభుత్వ భూమిని ఆక్రమించారన్న ఆరోపణలతో తమపై తప్పుడు కేసులు పెట్టారని వాపోయారు. శుక్రవారం మేడ్చల్ కలెక్టరేట్ వద్ద రైతులు కంసాని సుధాకర్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, దూసరి సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు.

**రెండు దపాలుగా సర్వేలు – నిర్ణయం మాత్రం శూన్యం**

సర్వే నెంబర్ 617లో 13.02 ఎకరాల రైతుల భూమి, పక్కనే 618లో 20.26 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. హద్దులను ఖరారు చేయాలని కోరుతూ మీ సేవ ద్వారా అప్లై చేసిన రైతులు, ఫిబ్రవరి 13న మండల సర్వేయర్ సునీతతో సర్వే చేయించారు. అయితే తహసీల్దార్ ఆశోక్ కుమార్ ఆ సర్వే సక్రమం కాదంటూ హద్దురాళ్లను తొలగించాలంటూ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు ఆదేశించారు. అనంతరం మార్చి 18న డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సత్యమ్మ మరోసారి సర్వే చేసినప్పటికీ, హద్దులు ఖరారు చేయకుండా వెనక్కి వెళ్లిపోయారని తెలిపారు.

**రైతుల డిమాండ్లు:**

– సర్వే నం.617, 618 మధ్య హద్దులను తక్షణమే ఖరారు చేయాలి
– మాపై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలి
– జవహర్‌లాల్ నెహ్రూ మిషన్ కాలనీలో ఖాళీ స్థలాలపై జరిగిన అక్రమాలపై విచారణ జరపాలి
– జిల్లా కలెక్టర్ మను దీప్ చౌదరి స్వయంగా పరిశీలించి సమస్యను పరిష్కరించాలి

**హద్దురాళ్లు పెడితే... కేసా?**

మే 5న సర్వేయర్ సూచించిన ప్రదేశంలో రైతులు హద్దురాళ్లు పెడుతుండగా, తహసీల్దార్ ఆశోక్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే కంసాని సుధాకర్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదైంది. "నాలుగు నెలలుగా హద్దుల కోసం అధికారుల చుట్టూ తిరిగాం. ఎటువంటి స్పందన రాకుండా, చివరకు మాపైనే కేసులు పెట్టడం అన్యాయం" అని పేర్కొన్నారు.

**"జవహర్‌లాల్ నెహ్రూ మిషన్ కాలనీలోనే అక్రమ రిజిస్ట్రేషన్లు"**

కంసాని సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... సుమారు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిలో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పట్టణ పునరుత్థాన మిషన్ (JNNURM) కింద కాలనీ నిర్మించబడింది. ఆ కాలనీలోని దక్షిణ భాగంలో ఉన్న ఖాళీ స్థలాన్ని కొందరు ఆక్రమించి, జీవో నం.59ను ఆధారంగా చూపిస్తూ తహసీల్దార్ కార్యాలయంలో అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని ఆరోపించారు. "ఇది బయటపడుతుందన్న భయంతోనే నాపై తప్పుడు కేసులు పెట్టిస్తున్నారు. భయభ్రాంతులకు గురిచేస్తున్నారు" అని పేర్కొన్నారు.

**కలెక్టర్ రంగంలోకి రావాలి**

"కబ్జాదారుల కోసం అధికారులే సహకరిస్తున్నట్లు కనిపిస్తోంది. మా భూములను కాపాడటంతో పాటు, ప్రభుత్వ భూమిని కబ్జాల నుండి రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను దీప్ చౌదరి విచారణ జరిపి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి" అని రైతులు విజ్ఞప్తి చేశారు.

## మీర్జాపూర్ రోడ్డు పనులను ప్రారంభించాలి



చంగోముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమతులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**పూడూర్ మేజర్‌న్యూస్ (జూన్ 27)**ః మీర్జాపూర్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్ శ్రీదర్ పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు నుండి మిర్జాపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డును జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి పరిశీలించారు. మెయిన్ రోడ్డు నుండి గ్రామం వరకు రోడ్డు అంచనా వ్యాయాయాన్ని వివరాలను ఈఈపిఆర్ ఉమేస్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు 3.5 వెడల్పుతో 1.3 కిలో మీటర్ 80 లక్షలు ఖర్చు అవుతుందని ఆయన తెలిపారు. రోడ్డు పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులకు ఆయన ఆదేశించారు. గ్రామానికి సంబంధించి పంచాయతీ సెక్రెటరీ గ్రామంలో వీధి లైట్లు మరియు చెత్త సేకరణ టాక్టర్, రోజువారీగా ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం చంగోముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సుదీర్, డిఆర్డిఏ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, తదితర అధికారులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో

# బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

▸▸ నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయానికి లక్ష రూపాయల విరాళం అందజేత



బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

**పూడూర్ మేజర్ న్యూస్ (జూన్ 27)**ః బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రేగడి మామిడిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ నిర్మల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీని విడి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి బార్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయానికి 1లక్ష రూపాయల విరాళం అందజేశారు. గ్రామ ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేశం, మాజీ కో– ఆప్షన్ సభ్యులు అజీమోదిన్, మాజీ ఏఎంసీ చైర్మన్ అజారుద్దీన్, బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు రాయిస్ అహ్మద్ ఖాన్, సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి ప్రభాకర్ గుప్తా, రామ్ రెడ్డి, అంజిరెడ్డి, వెంకటయ్య, లక్కం సత్యనారాయణ ,యువ నాయకులు హరీశ్వర్ రెడ్డి, ప్రవీణ్, పాండు, హరికృష్ణ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ యంనంపేట్ ఔటర్ సర్వీస్ రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరుతూ ఎంపి ఈటెలకు వినతి



ఎంపీ ఈటెల రాజేందర్‌కు వినతి పత్రం ఇస్తున్న దృశ్యం.

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 27) :**

ఘట్‌కేసర్ యంనంపేట్ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు పనులు అసంపూర్తిగా ఉండడంతో ప్రజలు, వాహణ దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని పోచారం మున్సిపాలిటీ 2వ వార్డు మాజీ కౌన్సిలర్ నర్రి ధనలక్ష్మీ కాశయ్య కురుమ శుక్రవారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కు మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శణ్ రెడ్డితో కలసి వినతి పత్రం అందజేశారు. ఔటర్ సర్వీస్ రోడ్డు పనులు అసంపూర్తిగా ఉండడంతో యంనంపేట్ గ్రామం నుండి వాహణాలు రాకపోకలు సాగించడంతో ప్రజలు ప్రమాధాలకు గురైతున్నారని, అంతే కాకుండా అంతర్గత రోడ్లు ద్వంసమైతున్నాయని తెలిపారు. సర్వీస్ రోడ్డు పూర్తి చేయించే విధంగా కృషి చేయాలని కోరారు. నగరానికి కూతవేటు దూరంలో ఉన్న యంనంపేట్, ఇస్మాయిల్ ఖాన్ గూడ గ్రామాలకు కృష్ణ జలాలు రావడం లేదని, యంనంపేట్ బ్రిడ్జిపై గుంతలు ఏర్పడడంతో వాహణదారులు ప్రమాధాలకు గురైతున్నారని, బ్రిడ్జిపై బిటిగాని, సిసిగాని రోడ్డు వేయడానికి ఎంపి నిధులు విడుదల చేసే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రావలుకోల్ పద్మరావు, పోలగోని సురేందర్ గౌడ్, నల్లరాళ్ళ చంద్రారెడ్డి, దొంతులపల్లి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వంగేటి బాపిరెడ్డికి ప్రభుత్వ న్యాయ బాధ్యత

### కుషాయిగూడ కోర్టులో గవర్నమెంట్ ప్లీడర్‌గా నియామకం



అడ్వకేట్ వంగేటి బాపిరెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జూన్,27):** మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కుషాయిగూడలోని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టుతో పాటు సమాన హోదాలో ఉన్న కోర్టులకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా వంగేటి బాపిరెడ్డి అడ్వకేట్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. న్యాయ, శాసన వ్యవహారాలు మరియు న్యాయ శాఖ తాజాగా విడుదల చేసిన జీవో రిజి. నెం.436 (తేదీ: 23.06.2025) ప్రకారం ఆయనను నియమించారు. మూడు సంవత్సరాల కాలానికి ఈ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నియామకానికి సంబంధించి మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ నివేదికను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం ఆమోదం తెలిపినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నియామక తేదీ ప్రభుత్వానికి తెలియజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా వంగేటి బాపిరెడ్డి మాట్లాడుతూ, "ప్రభుత్వం తరపున న్యాయస్థానాల్లో ప్రతినిధ్యం వహించేందుకు అవకాశం రావడం నాకు గౌరవకార్యంగా అనిపిస్తోంది. న్యాయసూత్రాలకు కట్టుబడి, సమర్థవంతంగా ప్రభుత్వ ప్రయోజనాలను రక్షించేందుకు కృషి చేస్తాను" అని తెలిపారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

- ఉద్దెమర్రి మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్
- అదనంగా 82మందికి ఇండ్లు మంజూరు చేయాలనీ వజ్రెష్ యాదవ్ కు వినతి పత్రం



**శామీర్ పేట్,మేజర్ న్యూస్ (జూన్ 27):**

అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఉద్దెమర్రి మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్ అన్నారు. మూడుచింతలపల్లి పురపాలక సంఘం ఉద్దెమర్రి లో అర్హులైన నిరుపేదల కుటుంబాలకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....

ఉద్దెమర్రి గ్రామానికి మొదటి విడతలో 22 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని ఆ ఇండ్లకు ముగ్గులు పోసి నిర్మాణం పనులు చేపట్టారని తెలిపారు. గ్రామంలో అదనంగా మరో 82మంది ఇండ్లు లేనివారు ఉన్నారని వారికి రెండవ విడతలో ఇండ్లు మంజూరు చేయాలని వజ్రేష్ యాదవ్ ను కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ పట్ట బాలనర్సిహా, నల్ల ప్రభాకర్ రెడ్డి, పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి, వెంకటగిరి ప్రసాద్, దుర్గం ప్రవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చిప్పకూడు తిన్నా తెలిసిరాలేదా..?



- చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత నీకు లేదు
- కేసిఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ టిడిపి పాఠాలు నేర్చినవారే
- బిర్యానీ, రొయ్యల పులుసు గురించి 'కవిత' మాటలా..!
- టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు

షాద్‌నగ ర్, మేజర్‌న్యూస్ (జూన్ 27): తీహార్ జైలులో చిప్పకూడు తిన్నాగాని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితకు అసలు విషయం ఇంకా తెలిసిరాలేదని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఎద్దేవా చేశారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలో బక్కని నర్సింలు మీడియాతో మాట్లాడుతూ బనకచర్ల వ్యవహారంలో కవిత చేసిన వాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. లిక్కర్ స్కామ్‌లో తెలంగాణ పరువు తీసి తీహార్ జైలులో ఉండి వచ్చిన కవిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై విమర్శలు చేయడం పూర్తిగా అవివేకం అన్నారు. సముద్రంలోనికి వృధాగా పోతున్న గోదావరి నీటితో రాయలసీమ, పల్నాడు ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందడుగు వేస్తున్న క్రమంలో పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో ఇరు రాష్ట్ర ప్రజలకు రాజకీయంగా చోటుచేసుకుంటున్న సంఘటనల గురించి తెలియాలన్నారు. కేంద్ర జలవనరుల శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలు కూడా ఫిర్యాదులు చేశారని ఈ విషయమై సమాలోచనలు జరుగుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వంతో పాటుగా న్యాయస్థానాలు కూడా ఈ అంశంలో న్యాయం చేయడానికి సిద్ధంగా ఉంటాయన్నారు. ఇదంతా పక్కనపెట్టి బనకచర్ల విషయాన్ని రాజకీయంగా వాడుకునేందుకు కవిత చేస్తున్న వ్యాఖ్యలు అర్ధరహితమన్నారు. చంద్రబాబును విమర్శించే ముందు కవిత ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. రోజా ఇంటికి వెళ్లి కుటుంబ సమేతంగా రొయ్యల పులుసు తిని రాయలసీమను రతనాలసీమగా మారుస్తామని చెప్పింది కేసిఆర్, కవిత కాదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో తెలంగాణలో కేసిఆర్ పరిపాలన గురించి కవిత మాట్లాడితే బాగుంటుందన్నారు. కాళేశ్వరం అక్రమాలపై కేసిఆర్, హరీశ్‌రావు, ఈ ఫార్ములా రేస్, డ్రగ్స్ దందా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కవిత స్పందించాలన్నారు. టిడి పి పార్టీ నేర్పిన పాఠాల ద్వారానే మీ తండ్రి ముఖ్యమంత్రి అయ్యారని, రేవంత్ రెడ్డి కూడా టిడిపిలో పాఠాలు నేర్చుకున్నవారేనన్న విషయం మరవకూడదన్నారు. టిడిపి పార్టీ ఎందరికో రాజకీయ జీవితం అందించిందని తెలంగాణ సెంటిమెంట్‌తో అధికారంలోనికి వచ్చి ప్రజలను దోచుకున్న మీకు ఆ విషయం తెలియదని మండిపడ్డారు.

## రాంబల్‌నాయక్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి



కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 27): రాష్ట్ర మాజీ ఎస్సీ, ఎస్టీ కమీషన సభ్యుడు రాంబల్ నాయక్ మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి పరామర్శించి సానుభూతిని తెలిపారు. రాంబల్‌నాయక్ తండ్రి గోప్యా నాయక్ గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి కేశంపేట మండలం ఎక్లాస్‌ఖాన్‌పేట పరిధిలో పొడగుట్టతండాకు వెళ్లి రాంబల్‌నాయక్‌ను పరామర్శించి గోప్యా నాయక్ ఆత్మకు శాంతి చేకూర్చాలని దేవుడిని ప్రార్థించారు. అదేవిధంగా చౌదరిగూడ మండలం ఇంద్రానగర్ మాజీ సర్పంచ్ అక్రమ్ సోదరుడు ఖాజాపాషా అనారోగ్యంతో మృతి చెందడంతో అక్రమ్‌ను పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్సీ వెంట చౌదరిగూడ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆసీఫ్, పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు రాంచందర్‌నాయక్, నర్సింహ్మ పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు ఖండిస్తున్నాం

### సీఐటియు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 27): సమస్యల పరిష్కరించకుండా పోలీసులతో అక్రమ అరెస్టులు చేయడాన్ని ఖండిస్తున్నామని సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్క రించాలని చలో హైద్రాబాద్ పిలుపు మేరకు బయలు దేరడానికి ముందు కందుకూరు పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్టేషన్‌కు తర లించారు. ఈసం దర్భంగా బాల్‌రాజ్ మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వకుండా అరకొర వేతనాలతో వెట్టి చాకిరి చేస్తున్న పర్మినెంట్ చేయకుండా 30 సంవత్సరాలు పనిచేస్తున్న కార్మికుల మల్టీపర్పస్ పేరుతో అతితక్కువ ఫీజులు అతి తక్కువ వేతనాలతో చెల్లిస్తూ వేతనాన్ని మల్టీపర్పస్ పేరుతో 7500 చెల్లిస్తున్నారని అన్నారు. కొన్ని గ్రామ పంచాయతీలలో కార్మికులు 3 నుండి 4 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు 26 వేల వేతనం, 10 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే కార్మికులు తరుపున పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు

### -తహసీల్దార్ బోయిని కృష్ణయ్య



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 27) : ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాలు నిర్మిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ బోయిని కృష్ణయ్య హెచ్చరించారు. చేవెళ్ల మండలం నాంచేరి రెవెన్యూ పరిధిలోని ఇంద్రారెడ్డినగర్‌లో సర్వే నెం.56లో 2ఎకరాల 20గుంటలు ప్రభుత్వ పాఠశాలకు కేటాయించారు. ఆ స్థలంలో 7మంది స్థానికులు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇండ్లు నిర్మిస్తున్నట్లు సమాచారం రావడంతో శుక్రవారం చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్, ఎస్సై సంతోష్‌రెడ్డి, ఆర్ఐ చంద్రమోహన్, పవన్, సిబ్బందితో కలిసి అక్రమ నిర్మాణాలను తొలగించారు. ఈసందర్బంగా తహసీల్దార్ మాట్లాడుతూ.... ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి అక్రమంగా కట్టడాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నాంచేరి రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.56లో 2ఎకరాల 20గుంటలు ప్రభుత్వ పాఠశాలకు కేటాయించడం జరిగిందన్నారు. ప్రభుత్వ స్థలంలో ఇండ్లు నిర్మించుకునేందుకు ఎవరికి అనుమతులు లేవన్నారు. ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గ్రామాలల్లో ఎవరైన ప్రభుత్వ భూములు, స్థలాలు ఆక్రమించినట్లు తెలిస్తే రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు .వారి వెంట రెవెన్యూ సిబ్బంది నర్సింలు, ప్రకాష్, ఆంజనేయులు, రవీందర్ తదితరులు ఉన్నారు.

## స్థానిక ఎన్నికల్లో పార్టీ శ్రేణులంతా సమిష్టి కృషితో బిఆర్ఎస్ సత్తాచాటాలి

★పెంజర్ల గ్రామ బిఆర్ఎస్ నూతన అధ్యక్షుడి సత్కారంలో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి



కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూన్ 27): పార్టీ శ్రేణులంతా సమిష్టిగా కృషిచేసి రాబోవు స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ శాసనమండలి సభ్యులు నగారకుంట నవీన్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. గ్రామ గ్రామానా బిఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేస్తూనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించి చైతన్యపర్చాలని ఆయన పేర్కొన్నారు. కొత్తూర్ మండలం పెంజర్ల గ్రామంలో శుక్రవారం బిఆర్ఎస్ గ్రామకమిటీ ఎన్నికను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గ్రామకమిటీ నూతన అధ్యక్షులు సంగుడం జంగయ్యను సత్కరించి అభినందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మెండే కృష్ణయ్య, మండల ఉపాధ్యక్షులు దామోదర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వనం బాల్‌రాజ్, గ్రామ కమిటీ నూతన అధ్యక్షులు సంగుడం జంగయ్య, గ్రామ ఉపాధ్యక్షుడు రాములు, బి.రాజు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశాల భీమయ్య,మాజీ వార్డుసభ్యులు పోచయ్య, గ్రామకమిటి మాజీ అధ్యక్షుడు మల్లయ్య, కార్యవర్గ సభ్యుడు బీరయ్య,గ్రామ మాజీ రైతు కోఆర్డినేటర్ శేఖర్ పాల్గొన్నారు.

## జగన్నాథుని పూజలో పాల్గొన్న ఘనాటే రాజు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 27):జగన్నాథుని రథయాత్ర సందర్భంగా అఫ్జల్ గంజ్, అశోక్ బజార్ లో కొలువుదీరిన జగన్నాథ స్వామి ఆలయంలో సామాజిక సంఘకర్త గనాటే రాజు ప్రత్యేక పూజలు నిర్వహించి, జగన్నాథ స్వామి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ఆయనకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సంద ర్భంగా రాజు మాట్లా డుతూ... విశ్వ భగవం తుడు పూరి జగన్నాథుని రథయాత్ర సందర్భంగా అశోక్ బజార్ లో గల జగన్నాథుని ఆలయంలో పూజలు నిర్వహించడం ఎంతో అదృష్టం అన్నారు. ఆ జగన్నాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి అమిత్ వ్యాస్, చంద్రకళ, ప్రీక్ష, నైనా, నమన్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్న బిజెఎంసి అధికారులు



గండిపేట్ మేజర్ న్యూస్ ( జూన్ 27)కమిషనర్ - డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశముల మేరకు 100 రోజుల ప్రణాళిక లో భాగంగా శుక్రవారం ఉదయం బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలో 4వ డివిజన్ లోని ఫోర్ట్ వ్యూ అపార్ట్మెంట్ లో తడి చెత్త పొడి చెత్త మరియు హానికరక చెత్త పై కాలనీ ప్రజలకు కమిషనర్ బి. శరత్ చంద్ర అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం కావడంతో ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని వెల్లడించారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో లార్వా బాల్స్ ను చల్లుతున్నామని తెలిపారు. అనంతరం 2వ డివిజన్లలో గాయత్రి నగర కాలనీ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించడంతోపాటు. 3వ డివిజన్లలో మాధవి నగర్ లో నిర్మితున్న నూతన సీసీ రోడ్డు పనులు పరిశీలించి అవసరమైన సలహాలు సూచనలు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఇ ఇ యాదయ్య , ఏఈ రాజ్ కుమార్ , శానిటేషన్ అధికారి వెంకట్ రెడ్డి , వార్డ్ ఆఫీసర్ మధుసూదన్ , బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, శానిటరీ జవాన్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లను నిర్జీవంగా మార్చేశారు

- విద్యుత్ అధికారులపై మండిపడుతున్న స్థానికులు
- వికారాబాద్ టౌన్ ఏఈ పూర్ణచందర్ తీరుపై విమర్శలు

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 27)**: వికారాబాద్ మున్సిపల్ పరిధిలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యవిధానాలతో పచ్చని ప్రకృతిని నాశనం చేశారు. వర్షాకాలం వచ్చిన నేపథ్యంలో విద్యుత్‌కు అంతరాయం కలుగకుండా వైర్లకు తగిలిన చెట్ల కొమ్మలను మాత్రమే తొలగించాల్సి ఉంటుంది. కాని వికారాబాద్ పట్టణంలో రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పచ్చని చెట్లను నేలమట్టం చేశారు. పెద్ద పెద్ద చెట్లను విద్యుత్ అధికారులు జెసిబీలతో తొలగించి పరిసరాలను నిర్జీవంగా మార్చేశారు. ముఖ్యంగా వికారాబాద్ కలెక్టరేట్ మార్గంలో, మహావీర్ రోడ్డులో పెరిగిన చెట్లను సగానికి నరికేయడంతో అక్కడి ప్రాంతం నిర్మానుషంగా కనిపిస్తుంది. అంతేకాకుండా మున్సిపాలిటీలోని పలు చోట్ల చెట్లను కట్ చేసి నేలతో సమానం చేశారు. కొమ్మలు తొలగించాల్సి ఉన్న చోటే, విద్యుత్ అధికారులు ఇష్టం వచ్చినట్లు చెట్లను నరికి వేస్తున్నారని ఇది ప్రకృతి విరుద్ధ చర్య అని స్థానికులు ఈ ఘటనపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇవి పదేళ్లలో పెరిగిన చెట్లు నీడనిస్తూ పర్యావరణాన్ని పరిరక్షిస్తున్న చెట్లను ఇంత నిర్లక్ష్యంగా తొలగించడం సరికాదని మండిపడుతున్నారు.

**వికారాబాద్ టౌన్ ఏఈ పూర్ణచందర్ నిర్లక్ష్యం..!**

వికారాబాద్ టౌన్‌లో విద్యుత్‌కు సంబంధించి అనేక సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలు పరిష్కరించకుండా వైర్ల కింద ఉన్న చెట్ల కొమ్మలను కత్తెరించాల్సింది పోయి ఏకంగా చెట్లను తొలగించడంతో టౌన్ ఏఈ పూర్ణచందర్ తీరుపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కొమ్మలను తొలగించే సిబ్బందికి సరైన ఆదేశాలు సూచనలు ఇచ్చి ఎక్కెడెక్కడ కొమ్మలను తొలగించాలి? ఎంత వరకు కట్ చేయాలనే ఆదేశాలు ఏఈ ఇవ్వాల్సి ఉంటంది. కాని అతను నిర్లక్ష్యంగా సిబ్బందికి ఎలాంటి సూచనలు ఇవ్వకపోవడంతో వారు ఇష్టానుసారంగా మొక్కలను తొలగించారని స్థానికులు మండిపడుతున్నారు. పచ్చని చెట్లు నేల పాలు కావడానికి ప్రధాన కారణం ఏఈ పూర్ణచందర్ అని మండిపడుతున్నారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారిపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ఏఈ పూర్ణచందర్‌ని వివరణ కోరగా.. తప్పు జరిగింది ఇప్పుడు ఏమి చేయలేము అని పొంతనలేని సమాదానం చెప్పడం గమనార్హం..



పచ్చని చెట్లను సగానికి తొలగించిన విద్యుత్ అధికారులు

# గడువులోపు సీఎంఆర్ రైస్‌ను అందజేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 27)**: రైతుల నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యమును రైస్‌గా మార్చి వెంటనే ప్రభుత్వంనకు సీఎంఆర్ రైస్ ను అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ పేర్కొన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని బాయిల్డ్ రా రైస్ మిల్లర్స్‌తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంతేకాకుండా 2024-25 రబీ సీజన్లో 8769 మెట్రి టన్నుల సన్నధాన్యమును రైతుల నుంచి కొనుగోలు చేశామని ఇట్టి వరి ధాన్యమును రైస్ గా మార్చి వెంటనే ప్రభుత్వంనకు చెల్లించాలని ఇట్టి సన్న బియ్యమును తిరిగి రేషన్ కార్డుదారులకు పంపిణీ చేయడం జరుగుతుం దన్నారు. కనుక వెంటనే సన్నధాన్యము కూడా ప్రభుత్వంకు అందజేయాలన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించినట్లయితే అట్టివారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి జిల్లా మేనేజర్ మరియు సహాయ సరఫరా అధికారి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు. సిఎంఆర్ దాన్యము డెలివరీ చేయుట గురించి రబీ 2024-25 సంవత్సరంలో 98,220 మెట్రిక్ టన్నుల వరి ధాన్యమును రైతుల నుంచి కొనుగోలు చేసి 217 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని తెలిపారు.

# కీసరలో అక్రమ మట్టి రవాణాపై బుల్డోజర్

- ఒక్కరోజే 60,000 జరిమానా
- రూ. లక్ష వరకు ఫైన్, కేసులు తప్పవన్న తహశీల్దార్

**కీసర,మేజర్ న్యూస్ (జూన్ 27)**:

కీసర మండల పరిధిలో అక్రమ మట్టి రవాణాపై రెవెన్యూ శాఖ గట్టి చర్యలు తీసుకుంటోంది. బుధవారం ఒక్కరోజే నాలుగు లారీలను, ఒక హిటాచి యంత్రాన్ని అధికారులు పట్టుకున్నారు. ఒక్కొక్క లారీకి రూ.10,000 చొప్పున రూ.40,000 జరిమానా, హిటాచికి రూ.20,000గా మొత్తం రూ.60,000 (అక్షరాల అరవై వేల రూపాయలు)లతో శుక్రవారం జరిమానా విధించారు.



కీసర మండల తహశీల్దార్ యు.అశోక్ కుమార్

ఈ సందర్భంగా తహశీల్దార్ అశోక్ కుమార్ మాట్లాడుతూ...

"ప్రభుత్వ భూములు, లేదా అనుమతి లేని వ్యక్తిగత భూముల నుంచి మట్టి తరలిస్తే, అది చట్టవిరుద్ధం. వాహన యజమానులు ముందుగా టీసీ (ట్రాన్స్‌పోర్ట్ చలాన్) అనుమతులు తీసుకోవాలి. ఇలా అధికార అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే రూ.1,00,000 వరకు జరిమానా విధించబడుతుంది. అంతేకాకుండా బైండోవర్ కేసులు కూడా నమోదు చేసి, సంబంధిత వాహన యజమానులను జిల్లాలోని అన్ని తహశీల్దార్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్‌లకు హాజరయ్యేలా చర్యలు తీసుకుంటాం," అని హెచ్చరించారు.



అక్రమ మట్టి తరలింపుపై..పట్టుబడిన లారీలు

అలాగే, వాటర్, ల్యాండ్ అండ్ ట్రీస్ యాక్ట్ (వాల్టా చట్టం) ప్రకారం మట్టి తవ్వకాలకు ముందుగా అనుమతి తీసుకోవాలని ఆయన తెలిపారు.

"వాల్టా చట్టాన్ని ఉల్లంఘించడం వల్ల పర్యావరణానికి, భూగర్భజలాలకు హాని కలుగుతుంది. అందువల్ల ఈ చట్టాన్ని కచ్చితంగా పాటించాలి. అక్రమ తవ్వకాలపై రెవెన్యూ శాఖ నిరంతరం నిఘా ఉంచుతోంది. ప్రజలు నిబంధనలు గౌరవించకపోతే కఠిన చర్యలు తప్పవు," అని స్పష్టం చేశారు.

# పరిగిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్....

- రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో ఫ్లాగ్ మార్చ్....
- పాల్గొన్న పరిగి డీఎస్పీ శ్రీనివాస్...



ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న మరియు డిఎస్పి శ్రీనివాస్, సిఐ, ఎస్ఐ

**పరిగి. మేజర్ న్యూస్ (జూన్ 27)** పర్యపట్టణంలో శుక్రవారం పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో పరిగి పట్టణంలో పోలీస్ స్టేషన్ నుండి గాంధీ చౌక్ మీదుగా గంజి రోడ్ బస్టాండ్ బార్పేట్ నుండి జామా మసీద్ హనుమాన్ టెంపుల్ పోస్ట్ ఆఫీస్ మీద పోలీస్ స్టేషన్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిగి డిఎస్పి శ్రీనివాస్, సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పర్యపట్టణంలో ఫ్లాగ్ మార్చి నిర్వహిస్తున్న రాపిడ్ యాక్షన్ ఫోర్స్.

# పోయిన ఫోన్ తిరిగి అప్పగింత

## ఎస్ఐ విమల




బంట్వారం, మేజర్ న్యూస్ (జూన్ 27): మండల పరిధిలోని మంగ్రాస్ పల్లి గ్రామానికి చెందిన చిట్టెంపల్లి విష్ణు అనే యువకుడు ఫోన్ గత నెలలో ఫోన్ పోగొట్టుకున్నాడు. బాధితుడు పోలీస్ స్టేషన్ సంప్రదించగా పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ ను రికవరీ చేసి ఎస్సై విమల బాధితుడికి అప్పగించారు. ఫోను పోగొట్టుకున్న యువకుడు విష్ణు మండల పోలీస్ సిబ్బందికి బంటారం ఎస్సై విమలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అనారోగ్యంతో కానిస్టేబుల్ మృతి



పోలీసు గౌరవ వందనంతో అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 27) : కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ గోపాల్ అంత్యక్రియలు శుక్రవారం పోలీసు లాంఛనాలతో నిర్వహించారు. కొడంగల్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. శుక్రవారం స్వగ్రామం నర్సాపూర్‌లో జరిగిన అంత్యక్రియలకు కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, దుద్యాల, దౌల్తాబాద్ ఎస్ఐలు యాదగిరి, రవిగౌడ్ హాజరై నివాళులు అర్పించారు. అనంతరం పోలీసు గౌరవ వందనాలతో అంత్యక్రియలు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దుకాణ సముదాయ ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ రగడ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 27) దుకాణ సముదాయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రోటోకాల్ రగడ చోటుచేసుకుందిడిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తకు ఆహ్వానం లేదనిబిఆర్ఎస్ నాయకులు చైర్మన్ తో కలిసి మార్కెట్ కమిటీ శిలాఫలకం ముందు ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నియోజకవర్గం లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రోటోకాల్ పాటించకుండా కొత్త సాంస్కృతికి తెర లేపుతున్నారని అధికారిక కార్యక్రమాన్ని సైతంకాంగ్రెస్ పార్టీ సమావేశంగా మార్చి రైతులతో ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులను అవమాన పరుస్తున్నారని ప్రోటోకాల్ పక్కనపెట్టి శిలాఫలకంలో పేరు లేకుండాఆహ్వానించకుండా తన ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా,బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణంలోని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఎనిమిది కమర్షియల్ దుకాణ సముదాయాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గీత, ఆమనగల్లు మార్కెట్ కమిటీ సభ్యులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి ప్రారంభించడం జరిగిందని ఈ కార్యక్రమానికి డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గా ఉన్న తనను ఆహ్వానించకుండా శిలాఫలకంలో పేరు లేకుండా ప్రోటోకాల్ పాటించలేదని వారు ఆరోపించారు. తనను ఆహ్వానించకపోవడం మార్కెట్ కమిటీ పాలకవర్గం ఎమ్మెల్యే నారాయణరెడ్డి అవివేకానికి నిదర్శనం అని వారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉన్న నాలాపురం శ్రీనివాస్ రెడ్డి పాలకవర్గం ఏకపక్షంగా వ్యవహరించకుండా అప్పటి బిజెపి మున్సిపాలిటీ చైర్మన్, కౌన్సిలర్ల పేర్లను శిలాఫలకంలో పెట్టించి గౌరవించారని ప్రస్తుతం అలా జరగడం లేదని వారన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రూ. 65 లక్షలతో 8 కమర్షియల్ దుకాణ సముదాయ నిర్మాణానికి అప్పటి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ లు 2023 ఆగస్టు నెలలో శంకుస్థాపన చేశారని వారు గుర్తు చేశారు. ఇదే కాకుండా నియోజకవర్గంలో ఎటువంటి ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు జరిగినా ప్రతిపక్ష పార్టీ ప్రజా ప్రతినిధులకు గౌరవం లభించడం లేదని ఎమ్మెల్యే ఏకపక్షంగా వ్యవహరిస్తూ ప్రతి ప్రభుత్వ కార్యక్రమాన్నీ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం లాగా ప్రోటోకాల్ కు విరుద్ధంగా కొనసాగిస్తున్నారని వారు ఆరోపించారు. ఇలాంటి సంస్కృతి మరల కొనసాగితే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరించారు. అనంతరం రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ కు ప్రోటోకాల్ విషయమై ఫిర్యాదు చేసినట్లు పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ దో నాదుల సత్యం, బిఆర్ఎస్ నాయకులు సయ్యద్ ఖలీల్, సైదుల్ గౌడ్, రమేష్ నాయక్, వెంకటేష్, శ్రీను నాయక్, గుత్తి బాలస్వామి, ఎనుమల రమేష్, పరమేష్, భాస్కర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసుల కృష్ణయ్య, మహేష్ గణేష్, సతీష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

– మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 27) : బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు.బీజేపీ మండల అధ్యక్షులు మున్నూర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామానికి చెందిన యువకులు బీజేపీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మోడీ పథకాలకు ఆకర్షితులై బీజేపీలో చేరుతున్నారని తెలిపారు. బీజేపీలో యువతకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీజేపీ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో మాదిరెడ్డి మహేందర్‌రెడ్డి, ముంద్రికా బంటిగౌడ్, బట్టికాడి సతీష్, పాండు, నిఖిల్, శివకుమార్, ఊరడి శివకుమార్, అక్షయ్‌గౌడ్, చుక్కల వేణుగౌడ్, శివ, బి.అక్షయ్‌గౌడ్ చేరారు.

# పాఠశాలలోనే పుస్తకాలు కొనాలని నిబంధన

- తల్లిదండ్రులకు భారంగా మారిన పుస్తకాల కొనుగోలు
- ఎస్ఎఫ్ఐ, ఎన్‌యుఎస్ఐ ఆందోళన, పుస్తకాల స్టోర్ రూమ్‌కు తాళం
- శ్రీచైతన్య పాఠశాలపై విద్యాశాఖ చర్యలు తీసుకోవాలి
- ఎన్ఎస్‌యుఐ మండలఅధ్యక్షుడు ప్రభాకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సిద్దు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 27): పుస్తకాలు మాదగ్గరనే కొనాలనే నిబ్బంధన శ్రీచైతన్య పాఠశాల తల్లిదండ్రులకు హుకుం జారిచేసింది. కందుకూరు మండల కేంద్రంలోని శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో పుస్తకాలు అమ్ముతున్నారనే సమాచరంలో ఎన్ఎస్‌యు మండల అధ్యక్షులు ఆలేటి ప్రభాకర్, ఎస్ఎస్ఐ జిల్లా నాయకుడు సిద్దు, నాయకులు పాఠశాల ముందు ఆందోళన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.... మండలంలోని అనేక ప్రైవేట్ పాఠశాలలు విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతూ తమ ఇష్టాను సారంగా వ్యహరిస్తున్నారని,దీనిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.విద్యాధికారులు ప్రోద్భలంతోనే ప్రైవేట్ విద్యాసంస్థలు రెచ్చిపోయి పుస్తకాలు, యూనిఫామ్స్ అధిక ధరలకు అమ్ముతూ...విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని పిండుతున్నారని ఆవేదన చెందారు. పాఠశాలలో విద్యా వసతులు లేకున్నా వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యాశాఖ అధికారులు చూస్తు చూడనట్టు వ్యవహరిస్తే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నయిం,



శివ,గబ్బర్, మహమ్మద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లేడు- చౌదరి గూడెం మండల బిసి సేన అధ్యక్షుడుగా బోయ చెన్నయ్య ఏకగ్రీవం



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:27): చౌదరి గూడెం మండల కేంద్రము లోని ఆర్యసమాజం లో శుక్రవారం నాడు జరిగిన బి సి సేన సమావేశం లో అధ్యక్షుని ఎన్నిక.ఈ కార్యక్రమంలో జాతీయ బి సి సేన అధ్యక్షుడు బార్కా కృష్ణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ యాదవ్ లు పాల్గొన్నారు. భర్క కృష్ణ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల లో ని బి సి లు ఏకం కావాలి అని ఆయన అన్నారు. జాతీయ బి సి సేన సంఘం అధ్యక్షులు అర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు బి సి సేన స్థాపించడం జరిగింది అని ఆయన అన్నారు. గ్రామగ్రామాన మన బి సి లు సైనికుల్లా గా బి సి సేన నాయకులను తయారు చేయవలిన బాధ్యత స్థానిక అధ్యక్షుల పైన ఉంటుందని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్త స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి బి సి. నాయకుడు ఎదగాలి అంటే సమాజంలో రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన వారు ఎదగా లనే ఉద్దేశంతో బి సి సేన ముందుకెల్లుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌదరి గూడెం మండల ఉపాధ్యక్షుడు దామోదర్. రాజు. కోశాధికారిగా కే. సంధ్య, ప్రచార కార్యదర్శిగా రెడ్డి శ్రీను, నియోజకవర్గ బి సి సేన కార్యవర్గ సభ్యులు చెన్న బాలరాజు శ్రీ కాంత్. రాజు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో వంతెన నిర్మాణం పనులు పూర్తి చేయాలి



మొయినాబాద్ మేజర్ న్యూస్( జూన్ 27 ) మొయినాబాద్ శంకర్పల్లి మండలాలను కలుపుతూ గత ప్రభుత్వంలో మూసి వాగు పై చిన్న మంగళారం సమీపంలో వంతెన నిర్మాణానికి పునాదులు వేశారు కానీ ఆ పనులు పురోగతి సాధించకపోవడంతో శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్ శ్రీధర్ అధికారులతో కలిసి సందర్శించారు వంతెన నిర్మాణ పనులు ఎందుకు పూర్తి కావడం లేదని గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు వంతెన నిర్మాణానికి మొదట 5 కోట్ల రూపాయలు మంజూరు కాగా అడిషనల్ గా 2 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని మొత్తం కలిపి 7 కోట్లతో వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు ప్రస్తుతం 85% పనులు పూర్తయ్యాయని మిగతా పనులు త్వరలో పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు వంతెన నిర్మాణ పనులు పూర్తి అయినప్పటికీ అటు మహారాజుపేట ఇటు చిన్న మంగళారం గ్రామాల వరకు మూడు నెలల్లో రోడ్డు పనులు పూర్తిచేసి రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఇంజనీర్ చీఫ్ కనకరత్నం ఎన్ సి శ్రీనివాస్ రెడ్డి ఈ ఈ రాములు చేవెళ్ల డిప్యూటీ ఇంజనీర్ లీలా గణేష్ మొయినాబాద్ డిప్యూటీ ఇంజనీర్ విజయభాస్కర్ ఏఈ ప్రభాకర్ చిన్న మంగళవారం మాజీ సర్పంచ్ సుకన్య హరి శంకర్ గౌడ్ నాయకులు విష్ణు గౌడ్ ఆంజనేయులు గౌడ్ బుర్ర రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ రక్షణ కవచంలా ఉపయోగపడుతుంది : మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్



తుర్కయంజాల్, మేజర్ న్యూస్:(జూన్27) :వాహనధారులు హెల్మెట్ వాడడం వలన కలిగే ప్రయోజనాలపై శుక్రవారం మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ చౌరస్తా సాగర్ రహదరిపై ఆవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ చంద్రశేఖర్ మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించడంతో ఎలాంటి ప్రాణహాని జరగదని, హెల్మెట్ ధరించకపోవడంతో అనేకమంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.వాహనాధారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన హెల్మెట్ రక్షణ కవచంలా ఉపయోగపడుతుందన్నారు.రోడ్లపై రాకపోకలు కొనసాగించే వాహనదారులు ప్రతి ఒక్కరు తప్పక హెల్మెట్ ధరించి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని సూచించారు.అనంతరం రహదారిపై హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వాహనదారులను ఆపి వారికి ఫైన్ విధించకుండా హెల్మెట్‌ను కొనుగోలు చేయించి వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సీఐ గురు నాయుడు, ఎస్ఐ సాయినాథ్ గౌడ్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలి



శంషాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 27) : గ్రామపంచాయతీ వర్కర్స్ చలో కమిషనర్ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు నీరటి మల్లేష్ ను హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ వర్కర్స్ కు ఐదు నెలల నుండి వేతనాలు ఇవ్వడం లేదు గ్రామాలను శుభ్రం చేస్తున్న కార్మికులపై ఎందుకు ఈ కఠినమైన వివక్ష అని మండిపడ్డారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు. కానీ ఈ కాంగ్రెస్ మొండి ప్రభుత్వం పేద కార్మికులను కనికరించకుండా పరిపాలన సాగిస్తున్నది కాంగ్రెస్ పార్టీ కూడ గత బి ఆర్ ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం లాగానే వ్యవహరిస్తున్నది ఒకవైపు బీజేపీ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాశి కార్మికులకు అన్యాయం చేసే చట్టాలను తెస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దానికి తొత్తుగా కార్మికుల వేతనాలు ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు లేకుంటే ఎక్కడికక్కడ గ్రామాల్లోని మురికి కుంటలుగా మారుతాయని అన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇలా జరగకుండా చూడాలంటే కార్మికులకు వేతనం వెంటనే విడుదల చేయాలి అలాగే అరెస్టులు చేసి తప్పించుకోవడం ప్రభుత్వ లక్షణం కాదని అన్నారు. లేదంటే తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున సమ్మె కొనసాగుతుందని ఆయన హెచ్చరించారు.

# హైకోర్టు ఇచ్చిన గడువుకు ముందే బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి


బీసీ నేత రాజ్ కుమార్

- బీసీ రిజర్వేషన్లను పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది
- ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో టీఆర్ఎస్ బిజెపి ఫెయిల్
- జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్.

**తాండూరు మేజర్ న్యూస్(జూన్ 27):** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ జీవో జారీ చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు ఆమోదింప చేయడం అర్హనీయమే కానీ ఈ బిల్లు కేంద్రం ప్రభుత్వం ఆమోదింప చేయకపోవడంలో రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరించడం లో బీసీల లో అనుమానాలు తలెత్తుతున్నాయి అన్నారు. సెప్టెంబర్ 30 లోపు తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు తీర్పు రావడంతో బీసీ రిజర్వేషన్ల పెంపునకు ఎటువంటి అడ్డంకి కాదని రాష్ట్ర ప్రభుత్వానికి ఈ అంశంపై చర్యలు తీసుకునేందుకు తగిన సమయం లభించిందని రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి నెలరోజుల సమయం సరిపోతుం దని రిజర్వేషన్లను పెంచకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలు ఎట్టి పరిస్థితుల్లో సహించరని రాజ్ కుమార్ అన్నారు. భారత రాజ్యాంగ ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని 73 -74 వ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 %ఆ%6 ప్రకారం స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లను పెంచే అధికారం రాష్ట్రానికి ఇచ్చిందన్నారు ఇప్పటికైనా బీసీల విషయంలో రాజకీయాలు చేయకుండా చిత్తశుద్ధితో రిజర్వేషన్ల అమలుకు కార్యచరణ చేపట్టాలని రాజ్ కుమార్ డిమాండ్ చేశారు అదేవిధంగా బీసీ రిజర్వేషన్ల పెంపు అంశమై రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో తెలంగాణలో ఉన్న అన్ని పార్టీలతో పాటు టీఆర్ఎస్ బిజెపి పార్టీలు ఫెయిల్ అయ్యాయని రాజ్ కుమార్ అన్నారు.

# ఈసీఐఎల్‌లో శాశ్వత ఉద్యోగావకాశం

- రేడియోలాజికల్ సేఫ్టీ ట్రెయినీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం
- జిల్లా ఉపాధి కల్పనాధికారిణి యం. రాధిక

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 26):** కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్), హైదరాబాద్ యూనిట్‌లో ట్రెయినీ ఆఫీసర్ (రేడియోలాజికల్ సేఫ్టీ) పోస్టు భర్తీకి నోటిఫికేషన్ శుక్రవారం విడుదలైంది. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిణి యం. రాధిక సూచించారు. ఈ పోస్టుకు కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ), వ్యక్తిగత ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక జరగనుంది. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 40,000 నుంచి రూ. 1,40,000 వరకు వేతనం చెల్లించనున్నారు.

**అర్హతలు:**
గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి భౌతికశాస్త్రంలో కనీసం 60 శాతం మార్కులతో ఎం.ఎస్సీ ఉత్తీర్ణత అవసరం. ముంబయిలోని భాభా అణు పరిశోధనా కేంద్రం (బార్క్) నుండి పోస్ట్ ఎం.ఎస్సీ డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్, ఆర్పి అండ్ ఎడి విభాగం నుంచి ఆర్ఎస్ఓ సర్టిఫికెట్ ఉండాలి.


ఉపాధి కల్పన అ ధికారిణి

**దరఖాస్తు విధానం:**
జూన్ 18 నుంచి జూలై 8, 2025 వరకు అధికారిక వెబ్‌సైట్ www.ecil.co.inద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. సాధారణ, ఈడబ్ల్యూఎస్, ఓబీసీ అభ్యర్థులకు దరఖాస్తు రుసుము రూ.1000. ఈ రుసుమును కేవలం ఎస్‌బీఐ కలెక్ట్ ద్వారా మాత్రమే చెల్లించాలి. చెల్లింపు లింక్: https://www.onlines-bi.com/ sbicollect/icol-lecthome.htmcorpIDR20904 — చెల్లింపునకు ప్రకటన నం. 10/2025ను ఎంచుకోవాలి.

**సంప్రదింపుల కోసం:**
వివరాల కోసం: hrrect@ecil.co.in
ఇతర సమాచారం: madhaviaurorab@ecil.co.in
ఫోన్: 040-27182222
ఉద్యోగాన్వేషకులు ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని జిల్లా ఉపాది కల్పనా శాఖ అధికారిణి యం.రాధిక సూచించారు.

# నస్కల్ గ్రామంలో బీజేపీ రచ్చబండ కార్యక్రమం...

- కేంద్ర ప్రభుత్వ పథకాలు, నిధుల గురించి అవగాహన....
- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రామ్ చందర్...

**పరిగి. మేజర్ న్యూస్ (జూన్ 27)**
కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామాలలో కేంద్రం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను తెలియజేసేందుకు నిర్వహిస్తున్న రచ్చబండ కార్యక్రమానికి శుక్రవారం పరిగి మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా కార్యదర్శి బి.రాం చందర్ హాజరై మాట్లాడారు... కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చినటువంటి నిధుల వివరాలు, రైతులకు, మహిళలకు కర్షకులకు కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులకు వ్యాపారస్తులకు కేంద్ర ప్రభుత్వం యొక్క పథకాల గురించి మరియు లబ్ధిదారులను గుర్తించి వారి యొక్క ఫీడ్ బ్యాక్ తెలుసుకోవడానికే రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను ఇంకా ప్రజల్లోకి తీసుకొని వాటి యొక్క ఉపయోగాలను గుర్తించి అందరూ అర్హులు కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ 11 సంవత్సరాల వికసిత్ భారత్ కార్యక్రమం లో



రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా కార్యదర్శి రాం చందర్.

భాగంగా రచ్చబండ ద్వారా విస్తృత ప్రచారం చేసి ఈ దేశ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి నిధుల యొక్క వివరాలను అందరికీ వివరించి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీకి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ప్రముఖ కాసుల శ్రీనివాస్, ప్రభారి మాదారం నరసింహులు, పరిగి మున్సిపల్ అధ్యక్షులు గుండేపల్లి బాలకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు కోళ్ల మల్లేష్, సీనియర్ నాయకులు వెంకటయ్య, దస్తయ్య, ప్రధాన కార్యదర్శి ఎన్సి శ్రీనివాస్, భూత్ అధ్యక్షుడు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న బీజేపీ నాయకులు..

## యువత స్వయం ఉపాధితో
# అభివృద్ధి చెందాలి

- పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య
- కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్



డయాగ్నొస్టిక్ సెంటర్లో ప్రారంభిస్తున్న నాయకులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 27):** యువత స్వయం ఉపాధితో అభివృద్ధి సాధించాలని పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని డయాగ్నొస్టిక్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత ప్రభుత్వ ఉద్యోగాల కొరకు వేచి చూడకుండా ఏదో ఒక రంగంలో అభివృద్ధి సాధించా లన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుప్పలి వెంకటే శం, మాజీ ఎంపిటిసి మాలే కృష్ణయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగని ఎల్లయ్య, డయగ్నోస్టిక్ సెంటర్ నిర్వాహకుడు రవి, స్థానిక నాయకు లు పోలేపల్లి కృష్ణ, నాగని బిచ్చయ్య, సురేష్, లృగల లాలు, పెంటయ్య, దొమ్మ బాబు, మొగులయ్య, తుప్పలి వెంకట్రాములు, దొమ్మ వెంకట్, మ్యాకల యాదగిరి, నాగని మురళి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టవచ్చు
## ఎస్ఐ రమేష్ కుమార్


సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 27):** గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని ఎస్ఐ రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విజయచంద్ర ఫంక్షన్ హాలో దుకాణ యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసుల తో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగప డతాయని తెలిపారు. ప్రధాన రహదారులు బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు, దాతలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, దుకాణ యజమానులు పాల్గొన్నారు.

# పిల్లల సంరక్షణకు అన్ని శాఖల సమన్వయం అవశ్యకం

● మైనర్ పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్ట ప్రకారం కఠినమైన చర్యలు ● అదనపు ఎస్పీ పి.వి. మురళీధర్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ పి.వి. మురళీధర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 27)ః అన్ని డిపార్ట్‌మెంట్ల అధికారులు సమన్వయంతో పనిచేసి ఆపరేషన్ ముస్కాన్-11ను విజయవంతం చేయాలని అదనపు ఎస్పీ పి.వి. మురళీధర్ పేర్కొన్నారు. శుక్రవారం వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జూలై 1వ తేదీ నుండి ఆపరేషన్ ముస్కాన్-11 ప్రారంభం కానున్నందున అన్ని డిపార్ట్‌మెంట్ల అధికారులు సమన్వయంతో పనిచేసి ఆపరేషన్ ముస్కాన్‌ను విజయవంతం చేయాలన్నారు. నేడు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కార్మిక, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, పోలీస్, బాలల సంక్షేమ సమితి, రెవెన్యూ, విద్య, పంచాయతీ రాజ్ మరియు ఆరోగ్య శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తప్పిపోయిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చాలని, బాల్యవివాహాలను అరికట్టాలని, పిల్లలతో భిక్షాటన చేయకుండా చూడాలని ఆయన తెలిపినారు. ప్రమాదకర మైన కర్మాగారాలలో పిల్లలతో వెట్టిచాకిరీ చేయించడం చట్టరీత్యా నేరమని, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. బడీడు పిల్లలను చదువుకోనివ్వాలని, చదువుకోని వీధి బాలలను రక్షించాలని, రోడ్డుమీద కాగితాలు మరియు ప్లాస్టిక్ వస్తువులను ఏరుకునే పిల్లలను కాపాడాలని అదనపు ఎస్పీ కోరారు. వారిని బాలల సంక్షేమ సమితి ముందు హాజరుపరిచి కౌన్సెలింగ్ ఇప్పించాలని, వారందరూ చదువుకునే విధంగా పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. మానవ అక్రమ రవాణాను నిరోధించడంపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఆపరేషన్ ముస్కాన్-చీఎ కోసం ఇంచార్జ్ ఇన్‌స్పెక్టర్ షేక్ అన్వర్ పాషా ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బృందాలు జిల్లా అంతటా నిరంతరం తిరుగుతూ పిల్లలతో పనిచేయించుకునే వారిని గుర్తిస్తాయని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు ఎస్పీ గారు తెలిపారు.



పాల్గొన్న వివిధ శాఖ అధికారులు.

# ఆసుపత్రి మరమ్మతుపనులను పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వైద్యులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 27)ః** ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మరమ్మతుపనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్య అధికారులకు సూచించారు. శుక్రవారం సాయంత్రం పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ఆసుపత్రి అవసర విభాగాలను ఏర్పాటు చేసుకొని ప్రజలకు వైద్య సేవలను అందించే విధంగా ఆసుపత్రి తీర్చిదిద్దుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో మరమ్మత్తులు పంచాయతీ రాజ్ ఇఇ ఉమేష్ కుమార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరంశివారెడ్డి పెట్‌లో గల గోదామును జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరిశీలించారు. నిరుపయోగంగా ఉన్నగోదాముకు సంబంధించి మరమ్మత్తు పనులను పూర్తి చేసి ఉపయోగములోకి తీసుకు రావాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్ మరియు డిఆర్డిఏ శ్రీనివాస్ మరియు పిఆర్ఇఇ ఉమేష్, డాక్టర్ జ్యోత్స్న, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు

▶▶ తూకం తక్కవవేస్తే కఠిన చర్యలు
▶▶ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 27):** అర్హులైన లబ్దిదారులందరికీ కొత్త రేషన్ కార్డులు అందించడం జరుగుతుందని, ఇప్పటికే ప్రభుత్వం అందుకు సంబందించి ధరాఖాస్తులు తీసుకుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. నియోజక వర్గంలో మొత్తం 23 వేల దరఖాస్తులు ప్రజలనుండి అందాయయన్నారు. అన్ని దరఖాస్తులను నిషితంగా పరిశీలించి అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు అధికారులు సిద్దంగా ఉన్నారని తెలిపారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులను ఇవ్వకుండా కాలయాపన చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందన్నారు.

ప్రత్యేక గ్రామపంచాయితీలు ఏర్పాటు చేసి వాటికి ఆదాయ వనరులు లేకుండా బీఆర్ఎస్ పాలన సాగించిందని, కొత్త గ్రామ పంచాయితీలకు ఆదాయ వనరులను సమకూర్చే బాధ్యత తమ ప్రభుత్వానిదేనన్నారు.

గ్రామాల్లో , పట్టణాల్లో రేషన్ దుకాణాల్లో డీలర్‌లు తూకం తక్కువ వేస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. రేషన్ దుకాణాల్లో సంచులలో తూకం వేయడం ద్వారా 2 కిలోల మేర బియ్యం తక్కువగా వస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. డీలర్లు స్టాక్ పాయింట్ వద్ద సమస్యలను సరిదిద్దుకోవాలని లబ్దిదారులకు కొరత పెడితే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుదర్శన్ గౌడ్, అంబటి ప్రభాకర్, దేవేందర్, ఎలికట్ట మాజీ ఎంపిటిసి శ్రీశైలం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

**బాధితురాలు మమతకు రూ.10 వేలు సాయం చేసిన మాజీ చైర్మన్ చంద్రారెడ్డి**



ఆర్థిక సాయం చేస్తున్న చంద్రా రెడ్డి

కీసర,మేజర్ న్యూస్ (జూన్ 27):నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వెస్ట్ గాంధీనగర్ రోడ్ నెంబర్ ..1లో గురువారం ఉదయం ఓ రేకుల గుడిసెలో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో బాధితురాలు మాటేల మమతకు చెందిన గుడిసె పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లోని వస్తువులన్నీ కాలిపోవడంతో కుటుంబం పూర్తిగా నిరాశ్రయంగా మారింది.సమాచారం అందుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని బాధిత మమతకు రూ.10,000 నగదు సహాయం అందించారు. అనంతరం ఆమెకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, బీజేపీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ



లబ్దిదారులకు ప్రొసిడింగ్ అందిస్తున్న నాయకులు

**కందుకూరు, మేజర్‌న్యూస్ (జూన్ 27):** రాష్ట్ర ప్రభుత్వం గూడులేని పేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నాయకులు భూమి పూజ నిర్వహించారు. శుక్రవారం మండలంలోని కొత్తగూడలో ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులు బి.శ్రీలత మాధవ చారీకి ప్రొసిడింగ్ అందించి ముగ్గుపోసి భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, సౌడపు శేఖర్ గౌడ్, ఎండి.ఖదీర్, బొక్క దేవేందర్‌రెడ్డి, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు కుమ్మరి కృష్ణయ్య, దామోదర్‌రెడ్డి, అంగన్వాడీ టీచర్ సరస్వతి, లక్ష్మణ చారీ, నర్సింహ చారీ, వెంకట్ చారీ,నరేష్ చారీ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడి నిర్మాణానికి

# ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి విరాళం



కేశంపేట మండలం లింగంధనలో నిర్మించతలపెట్టిన పోచమ్మ గుడి నిర్మాణానికి విరాళం అందజేస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 27): కేశంపేట మండలం లింగంధనలో నూతనంగా నిర్మించతలపెట్టిన పోచమ్మ గుడి నిర్మాణానికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి శుక్రవారం లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఎమ్మెల్సీని సహాయం కోరిన వెంటనే లక్ష రూపాయలు విరాళం అందజేయడం పట్ల గ్రామస్తులు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సంబరాజు శేఖర్ పంతులు, తాంద్ర విష్ణువర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు యారం శేఖర్‌రెడ్డి, రాంచందర్‌నాయక్, లింగంధన గ్రామస్తులు క్రిష్ణయ్య, రామస్వామి, జంగయ్య, ఇస్తారి, బాలయ్య, మల్లేష్, నాగరాజు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

విలేకరులు కావలెను

ఈ క్రింది ప్రదేశములలో వార్తలు సేకరించుటకు విలేకరులు కావలెను. వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, చొరవవున్న యువకులకు ప్రాధాన్యం ఇవ్వబడును.

కావలసిన సెంటర్లు

మేడ్చల్ మండలం, మేడ్చల్ మున్సిపాలిటీ, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ

ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన నెంబర్

9652717123, 9948093110

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# శ్రీ మేడిపల్లి వీరాంజనేయ స్వామి ఆలయ
# నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవం




ఆలయ చైర్మన్‌గా ప్రమాణం
చేస్తున్న కవడపు రాంరెడ్డి



నూతన ఆలయ పాలకవర్గం సభ్యులను సన్మానం చేస్తున్న పలువురు.

**మేడిపల్లి మేజర్ న్యూస్ జూన్ 27**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్, మేడిపల్లి శ్రీ వీరాంజనేయ దేవస్థానం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం ఆలయ ప్రాంగణంలో శుక్రవారం దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఆలయ నూతన చైర్మన్ గా కవడపు రాంరెడ్డి ప్రమాణం చేశారు. ధర్మకర్తలుగా ఎన్,ఎన్,కె. దుర్గ, సింగం లక్ష్మణ్,బండిరాల భాస్కర్, తవిటి ప్రశాంత్, ఒంగూరి పరమేష్, శ్రీను నాయక్ లు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టిపిసిసి మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర జంగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి లు హజరై నూతన పాలకవర్గం సభ్యులను అభినందించి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

**ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా.....**
**చైర్మన్ కవడపు రాంరెడ్డి.**

మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా నిరంతరం శ్రమిస్తానని నూతన చైర్మన్ కవడపు రాంరెడ్డి అన్నారు. తనపై నమ్మకంతో దేవాలయ చైర్మన్ గా అవకాశం కల్పించిన పార్టీ అధిష్టాన పెద్దలకు నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మాజీ శాసన సభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, హరివర్ధన్ రెడ్డి, మాజీ మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, అధ్యక్షుడు తుంగతుర్తి రవిలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి,జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ దర్గ దయాకర్ రెడ్డి,వేముల మహేష్ గౌడ్, మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలరెడ్డి, జిల్లా మహిళ అధ్యక్షురాలు రాజునోల్ల లక్ష్మీ , నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,ఎండొమెంట్ ఇన్స్పెక్టర్ ప్రణీత్, ఆలయ ఈఓ రవీంద్రారెడ్డి, ప్రధాన అర్చకులు వినోద్, మాజీ కార్పొరేటర్లు, మాజీ కో-అప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల
# సన్నాహక సమావేశం

### ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి రాక




సమావేశంలో మాట్లాడుతున్న
కాంగ్రెస్ పార్టీ నాయకులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 27):

నేడు కుల్కచర్ల మండల కేంద్రంలోని మార్కెట్ యాడ్ ఆవరణలో 2గంటలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం విలేకరులతో వారు మాట్లాడుతూ...

మండలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ సత్య హరిచంద్ర, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లయ్య, మండల నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, గోవర్ధన్ రెడ్డి, వంశీధర్ రెడ్డి, కృష్ణయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు మజురు...

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ

**పరిగి. మేజర్ న్యూస్ (జూన్ 27)** ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళు మజురు అవుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ అన్నారు. పరిగి మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు , రుక్కుం పల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులకు ముగ్గువేసి భూమి పూజ చేసి ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... ఇల్లు లేని నిరుపేదలైన వారికి ఇళ్లు నిర్మించడానికి ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలనలో రూ. 5 లక్షలు మంజూరు చేస్తుందన్నారు. పరిగి నియోజక వర్గంలో ఎక్కువ సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లు ఇప్పించే విధంగా పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎవ్వరు కూడా అధైర్య పడకుండా అర్హత కలిగిన వారికి ఇళ్లు మంజూరు అవుతాయన్నారు. గత ప్రభుత్వాలు పేరు గొప్ప అన్నట్లుగా చేసి ఒక్కరికి ఇల్లు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ అని అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు తొందరగా ఇళ్లు నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి కే హనుమంతు ముదిరాజ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ కుడుముల యాదయ్య, కాంగ్రెస్ నాయకులు చిన్న నరసింహులు, గనేమోని శ్రీనివాస్, నస్కల్ చంద్రయ్య, కుడుముల వెంకటేష్, వార్డు ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో
# గోపాల్‌పూర్ ముందుండాలి

● గోపాల్‌పూర్‌లో 11మంది లబ్ధిదారులకు ఇండ్ల సర్టిఫికేట్లు అందచేత ● ఎంపీడీఓ రతన్‌సింగ్



పెద్దేముల్ మండల గోపాల్‌పూర్ గ్రామంలో
ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు వేస్తున్న అధికారులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 27):**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో గోపాల్‌పూర్ ముందుండాలని పెద్దేముల్ ఎంపీడీఓ రతన్‌సింగ్ అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల గోపాల్‌పూర్, రుద్రారంతో పాటు పలు గ్రామాలల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మార్కింగ్ వేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రతన్‌సింగ్ మాట్లాడుతూ పెద్దేముల్ మండల గోపాల్‌పూర్ గ్రామానికి 11 ఇండ్లు మంజురయ్యాయని తెలియచేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పునులు వేగవంతం చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పలు సూచనలు, సలహాలు అందచేశారు. మంజురైన ఇందిరమ్మ ఇండ్లను త్వరల్లో పూర్తి చేస్తే ప్రభుత్వం కూడ త్వరల్లో బిల్లులు అందచేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పరంగా నిధుల మంజురుల్లో ఏలాంటి జాప్యం జరుగడం లేదని చెప్పారు.పది రోజుల్లో బేస్మీట్ పనులు పూర్తి అయ్యేల చర్యలు తీసుకోవాలని గ్రామ కమిటి అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, ఇందిరమ్మ కమిటి సభ్యుడు రమేష్‌లకు అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో హౌజింగ్ ఏఈ అబ్దుల్ రహీం, గ్రామ పంచాయతి కార్యదర్శి రషీద్‌పాషా,గ్రామ కమిటి అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, రమేష్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా హరి శంకర్ గుప్తా

### వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గంగిశెట్టి గణేష్ గుప్తా ఏకగ్రీవ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, వర్కింగ్ ప్రెసిడెంట్ లను సన్మానిస్తున్న లక్ష్మాపూర్ ఆర్యవైశ్యులు

**శామీర్ పేట్, మేజర్ న్యూస్ (జూన్, 27):**

ఉమ్మడి షామీర్ పేట మండల ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షునిగా అలియాబాద్‌కు చెందిన గట్టు హరిశంకర్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మూడు చింతలపల్లికి చెందిన గంగిశెట్టి గణేష్ బాబు గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఈ ఎన్నికలు శుక్రవారం మూడు చింతలపల్లి పురపాలక సంఘ పరిధిలోని జగన్ గూడ కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు బెలిదే రమేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి బచ్చు నాగేష్ కుమార్‌లు ఎన్నికల అధికారులుగా బాధ్యతలు నిర్వహించారు.

ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ...

“ఆర్యవైశ్య సంఘం బలంగా ఉండాలంటే యువత ముందుకు రావాలి,” అని హరిశంకర్ గుప్తా పేర్కొన్నారు.సంఘ సమైక్యతను పరిరక్షించేందుకు ప్రతిజ్ఞ తీసుకున్నామని గణేష్ గుప్తా తెలిపారు.“సంఘ అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ప్రతి మండల స్థాయిలో విభాగాలను బలోపేతం చేస్తాం,” అని వారు వెల్లడించారు.

ఈ సందర్భంగా పలువురు ఉమ్మడి షామిర్ పేట మండల ఆర్యవైశ్య నాయకులు నూతన నాయకత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు విశ్వేశ్వర్ గుప్తా, గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా, మర్యాల వీరేశం గుప్తా, మర్యాల రవీందర్ గుప్తా, గంగిశెట్టి శివరాజ్, పెద్ది వెంకటేష్, పెద్ది సత్యం, పెద్ది రాము, రావికంటి శ్రీనివాస్, రావికంటి ముత్యాలు, గంగిశెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై ప్రత్యేక కార్యాచరణ

**★100 రోజుల ప్రణాళికలో భాగంగా సబితా ఇంద్రారెడ్డి కాలనీ సమస్యలపై ప్రత్యేక దృష్టి : మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్**





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 27):ప్రజల సమస్యలపై జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేశారు. ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మేరకు శుక్రవారం జల్ పల్లి మున్సిపాలిటీ, సబితా ఇంద్రారెడ్డి కాలనీలో స్థానికనాయకులతో కలిసి పర్యటించి, అక్కడి సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, మంచినీటి సదుపాయాల వంటి వాటిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ సబితా ఇంద్రారెడ్డి కాలనీలో ఎక్కువగా నిరుపేదలు నివసిస్తున్నారని, దీంతో ఇక్కడ సమస్యలు కూడా ఎక్కువగానే ఉన్నాయని, వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, రోడ్లు, మంచినీటి సదుపాయం, వీధిలైట్లు, తదితర సమస్యలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కమిషనర్ అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు యంజాల అర్జున్, నాగభూషణం, సిద్ధార్థ, మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ అధికారి రతన్, పర్యావరణ అధికారి శ్రీను, పారిశుద్ధ్య విభాగం సూపర్వైజర్ బుడమల కుమార్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని రక్షిస్తున్న బీజేపీ :మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 27) : బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తూ భారత రాజ్యాంగాన్ని కాపాడుతుందని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. కాంగ్రెస్ విధించిన ఎమ్మర్జెన్సీకి 50ఏళ్లు పూర్తయిన సందర్భంగా శంషాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో చేవెళ్ల బీజేపీ నాయకులు పాల్గొని ఎమ్మర్జెన్సీకి సంబంధించిన ప్లెక్సీ పోస్టర్లను చేవెళ్ల బీజేపీ నాయకులు వీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. దేశవ్యాప్తంగా ఎమ్మర్జెన్సీ విధించి దేశం కోసం పనిచేసిన వారి చావులకు కారణమైందన్నారు. ఎమ్మర్జెన్సీ సమయంలో అనైతిక సవరణలు, రాజ్యాంగంపై దాడి, అజ్ఞాతంగా పోరాడిన వీరులను జైల్లో పెట్టించారన్నారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని ప్రధాని మోడీ ప్రభుత్వం అమలుపరుస్తూ ముందుకు సాగుతుందన్నారు. 11ఏళ్ల పాలనలో దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల మున్సిపాలిటీ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, ధార్మికశాఖ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట్‌రాంరెడ్డి నాయకులు జైశంకర్, ఇంద్రాసేనారెడ్డి, జయసింహారెడ్డి, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# బోదాసు సావిత్రమ్మకు తల్లోజు ఆచారి, బిజెపి నాయకుల నివాళి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 27): మాడ్గుల మండలం ఫిరోజ్‌నగర్ (పేట) గ్రామానికి చెందిన బిజెపి నాయకులు బోదాసు శివకుమార్ తల్లి బోదాసు సావిత్రమ్మ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఈనెల 17న మృతిచెందింది. ఈ మేరకు శుక్రవారం ఫిరోజ్‌నగర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి జాతీయ బీసి కమీషన్ మాజీ సభ్యులు, బిజెపి రాష్ట్ర నేత తల్లోజు ఆచారి హాజరై బిజెపి మాడ్గుల మండల అధ్యక్షులు పెద్దయ్యయాదవ్, ఉపాధ్యక్షులు కడారి జంగయ్యయాదవ్, ఈర్లపల్లి మధు, వివిధ గ్రామాల నాయకులతో కలిసి సావిత్రమ్మ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. సావిత్రమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించినవారిలో బీసి కమీషన్ మాజీ సభ్యులు, బిజెపి రాష్ట్ర నేత తల్లోజు ఆచారి హాజరై బిజెపి మాడ్గుల మండల అధ్యక్షులు నల్లగాసుల పెద్దయ్యయాదవ్, ఉపాధ్యక్షులు కడారి జంగయ్యయాదవ్, ఈర్లపల్లి మధుతో పాటు బిజెపి గ్రామ కమిటి అధ్యక్షులు యాతం వెంకటయ్యయాదవ్, నాయకులు సత్తూరి రమేష్‌గౌడ్, వరికుప్పల రాములు, డేరంగుల కృష్ణ, బోదాసు శివకుమార్, వరికుప్పల గణేష్, కలకొండ రాజు, గుండ్లకుంట మహేష్‌గౌడ్,బోదాసు చిన్న శివకుమార్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## తుల్జాభవానీ దేవాలయ నిర్మాణానికి ఎల్.ఎన్.రెడ్డి రూ. 21,116ల విరాళం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 27): కడ్తాల్ మండలం కాన్గుబావితాండలో నూతనంగా నిర్మిస్తున్న తుల్జాభవానీ దేవాలయ నిర్మాణానికి తనవంతు తోడ్పాటునందించినట్లు కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆలయ నిర్మాణకర్తలకు శుక్రవారం 21వేల 116 రూపాయల విరాళం అందజేసినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా లక్ష్మినర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి ప్రతిఒక్కరు తోడ్పాటునందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిక్యా నాయక్, మాజీ ఉపసర్పంచ్ పాండు నాయక్, నాయకులు గోప్య నాయక్, శ్రీను నాయక్, బాలు నాయక్, రాజు నాయక్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు షాపురం టింకు రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన పార్టీ శ్రేణులు



గండిపేట్ మేజర్ న్యూస్ (జూన్ 27) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు షాపూరం టింకు రెడ్డి జన్మదిన సందర్భంగా. శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి, సంతోష్ ముదిరాజ్, బండారు కాంతు రెడ్డి, నర్సింగరావు, మహేందర్ రెడ్డి లు వీరితోపాటు పలు కాలనీ వాసులు తదితరుల పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే సొంతింటి కల సాకారం

**ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం అందజేసిన కొండల్ యాదవ్**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 27):పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాకారం అవుతుందని మాజీ కౌన్సిలర్ పందెం కొండల్ యాదవ్ అన్నారు.ఈ మేరకు శుక్రవారం జల్ పల్లి మున్సిపాలిటీ, పహాడీ షరీఫ్ 13వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మంజూరైన పత్రాలను కొండల్ యాదవ్, వార్డ్ ఆఫీసర్ తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గూడు లేని నిరుపేదలకు సొంతింటి కల నెరవేరుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఇచ్చిన హామీలకు కట్టుబడి నేడు ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు పొందని వారు లేరని,ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ చందర్, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు అనిస్ ఫాతిమా, ఇందిరమ్మ కమిటీ మెంబర్ మినాజ్, తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 27): కేశంపేట మండల కేంద్రంలో గురువారం గుండెపోటుతో మృతి చెందిన సంబ పురుషోత్తం కుటుంబానికి మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి రూ.5 వేలు, కేశంపేటకు చెందిన సీనియర్ జర్నలిస్టు గుండ్రాతి రమణగౌడ్ రూ.5 వేలు, తలసాని ఎల్లారెడ్డి రూ.4 వేలు, తలసాని పవన్‌కుమార్‌రెడ్డి రూ.3 వేలు ఆర్థిక సహాయం అందజేసి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్రాతి రమణగౌడ్, మంచె వెంకటయ్య, మంగలి శంకర్, ఎడుమ హరికిషన్‌రెడ్డి, తిమ్మగళ్ల అంజనేయులు, తిమ్మగళ్ల యాదయ్య, తిమ్మగళ్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి యూత్ సభ్యుల చేయూత



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 27) మున్సిపాలిటీ పరిధిలోని ముర్తుజపల్లి గ్రామానికి చెందిన కాలే మహేందర్ (టిల్లు) ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పరామర్శించారు. గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ సభ్యులు రూ, 25000 /- వేల ఆర్థిక సహాయాన్ని సమకూర్చి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కాలే సుభాష్, రాజు, అంబేద్కర్, స్వామి, యాదయ్య, బాలయ్య, కార్తీక్, సాయి, విక్రమ్, శ్రీకాంత్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల కబ్జాదారుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్న తాసిల్దార్...

- అజిత్ నగర్‌లో అక్రమ నిర్మాణాలను తొలగించిన రెవెన్యూ అధికారులు
- మొన్న తోల్కట్ట లో సర్వేనెంబర్ 155 నిన్న అజీజ్ నగర్ లో సర్వేనెంబర్ 177 లో అక్రమ కూల్చివేతలు
- ప్రభుత్వ భూముల రక్షణకు పటిష్ట చర్యలు
- ప్రభుత్వ భూముల్లో అక్రమ కబ్జాదారులను గుర్తించి వారిపై చర్యలకు సిద్ధమవుతున్న రెవెన్యూ అధికారులు





మొయినాబాద్ మేజర్ న్యూస్( జూన్ 27) ప్రభుత్వ భూములను అక్రమ కబ్జా చేసి ఇదేచ్ఛగా కొందరు అనుభవిస్తుంటే మండల పరిధిలో కొందరు రియల్ వ్యాపారులతో కుమ్మక్కై అక్రమ కబ్జా చేసేందుకు విపళయత్నాలు చేస్తున్న వారి గుండెల్లో గూగుల్ పుట్టిస్తూ ఆట కట్టించేందుకు చర్యలు తీసుకుంటున్న రెవెన్యూ అధికారుల తీరు చూస్తుంటే అనక తప్పదు

గత బుధవారం తోల్కట్ట రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 155 లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు శుక్రవారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్ నగర్ రెవెన్యూ లో హైదరాబాద్ బీజాపూర్ రహదారికి ఆనుకొని ఉన్న గల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 177లో రెండు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అక్రమ నిర్మాణాలను తాసిల్దార్ గౌతం కుమార్ ఆదేశాలతో రెవెన్యూ సిబ్బంది గిర్దవర్ రాజేష్ స్థానిక పోలీసుల సహాయంతో జెసిబి తో తొలగించారు అదే సర్వే నంబర్లు మరో రెండు ఎకరాలు కబ్జాకు గురవుతున్న ఖాళీ భూమిలో ప్రభుత్వ సూచిక బోర్డును ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ గౌతమ్ కుమార్ మాట్లాడుతూ మొయినాబాద్ మున్సిపాలిటీ రెవెన్యూ పరిధిలో మండల పరిధిలో ఏ ప్రభుత్వ భూమిని ఎవరైనా కబ్జా చేసినా ఊరుకునే ప్రసక్తే లేదని ఇప్పటికీ ఎవరైనా కబ్జా చేసి ఉంటే స్వచ్ఛందంగా ప్రభుత్వ భూమిని వదిలేయాలని హెచ్చరించారు లేని పక్షంలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్టు గుర్తిస్తే అందులోని నిర్మాణాలను కూల్చివేయడమే కాకుండా కబ్జా చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని పీడీ యాక్ట్ క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు మండలంలోని ప్రతి గ్రామంలోని ప్రభుత్వ భూములను రెవెన్యూ సిబ్బంది సందర్శించి సందర్శించాలని రెవెన్యూ సిబ్బందికి ఆయన తెలిపారు ఆయా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములకు త్వరలోనే యుద్ధప్రాతిపదికన ఫెన్సింగ్ వేసి ప్రభుత్వ సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని రెవెన్యూ సిబ్బందికి ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది భాస్కర్ తదితరులు పోలీసులు పాల్గొన్నారు.

# హక్కులను కాలరాసిన ఎమర్జెన్సీని ప్రజలకు వివరించాలి

- భారత చరిత్రలో 1975 జూన్ 27 ఒక చీకటి అధ్యాయం
- కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ
- కాంగ్రెస్ పార్టీకి భారత దేశంలో వుండే హక్కు లేదు
- ఆర్ ఎస్ ఎస్, జనసంఘ్, ఎమర్జెన్సీ నుంచి దేశాన్ని కాపాడింది
- బీజేపీతోనే మాత్రమే భారతదేశ భవిష్యత్తు వుంది
- కుటుంబ వ్యక్తి ఆరాధాన చేసే కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలి




శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 27) : భారత దేశంలో కాంగ్రెస్ పార్టీ నాటి దేశ ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్యంలో ఒక చీకటి అధ్యాయానికి 50 సంవత్సరాలు త తమ పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో శంషాబాద్ లో సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, పొంగులేటి సుధాకర్ రెడ్డి, బీజేపీ కర్ణాటక తమిళనాడు ఇంచార్జ్, ఆకుల విజయ రాష్ట్ర బీజేపీ కార్యదర్శి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమర్జెన్సీ అరాచకంపై పుస్తకం విడుదల చేశారు. కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ...ప్రజా హక్కులను కాలరాసిన కాంగ్రెస్ పార్టీ అరాచకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు. భారతదేశ చరిత్రలో చీకటి అధ్యాయం 1975 జూన్ 25 అన్నారు. ఇందిరమ్మ నియంతృత్వ ధోరణిని ప్రజలకు వివరించాలని సూచించారు. రాజ్యాంగ సంక్షోభం తెచ్చిన ఇందిర అసలు రూపాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.ఎర్. ఎస్. ఎస్, జనసంగ్ వల్ల మాత్రమే భారతదేశం ఎమర్జెన్సీ నుంచి విముక్తి లభించిందని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయాలను తుంగలో తొక్కి నైతిక రాజ్యాంగ సవరణ ద్వారా ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగంపై దాడి చేశారన్నారు. ఈ ఎమర్జెన్సీ కాలంలో 7వందల మందిని పొట్టన పెట్టుకున్న నియంతలా ఇందిరమ్మ వ్యవహరించారన్నారు. కాంగ్రెస్ దేశంలో వుండే అధికారం కోల్పోయిందన్నారు. ఈ దొంగ గాంధీలు రాజ్యాంగాన్ని చేతిలో పెట్టి తిరుగుతున్నందుకు సిగ్గు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో బూర నర్సయ్య, రాష్ట్ర యువమోర్చ అధ్యక్షులు సేవేల్ల మహేందర్, కేఎస్ రత్నం, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, ప్రేమ్ రాజ్ యాదవ్, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# తుర్కయంజాల్ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు సక్రమాలుగా ఎలా ?



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జూన్ 27) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు అడ్డగోలుగా వెలుస్తున్నాయి. మున్సిపాలిటీలో అనుమతులు లేని నిర్మాణాలు పదుల సంఖ్యలో దర్శనమిస్తున్న మున్సిపల్, హెచ్ఎండిఏ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదు.మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ వార్డు కార్యాలయంలోనే మున్సిపల్ కమీషనర్ తో పాటు టౌన్ ప్లానింగ్ అధికారులు తమ విధి నిర్వహణకు సంబందించిన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.అది అలా ఉండగా వార్డు కార్యాలయంకు అతి సమీపంలో కొందరు వ్యక్తులు సెల్లర్ కు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా భారీ ఎత్తున సెల్లర్ తవ్వకాలను జరుపుతున్న మున్సిపల్ అధికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి చూడకపోవడంతో పల్ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అంతే కాకుండా అనుమతులకు మించి పెద్ద ఎత్తున నిర్మాణాలు కొనసాగిస్తూ లక్షల రూపా యలను సొమ్ము చేసుకుంటున్నారు. మున్సిపల్ అధికారులు కాసులకు కక్కుర్తి పడి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలేదని అధికారులపై




పలువురు మండిపడుతున్నారు.మున్సిపల్ టౌన్ ప్లానింగ్ కిందిస్థాయి సిబ్బంది ఔట్సోర్సింగ్ సిబ్బంది కావడంతో మున్సిపల్ ఉన్నతాధికారులకు తప్పుడు నివేదిక ఇవ్వడంతోనే పలు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలేదనే విమర్శలు గుప్పుమంటున్నాయి.అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు అందిన చర్యలు తీసుకోవడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పలువురు ఆరోపిస్తున్నారు.అనుమతులు లేకుండా నిర్మించే అక్రమ నిర్మాణాలు సక్రమాలుగా ఎందుకు నిలుస్తున్నాయని స్థానికులు అధికారులపై మండిపడుతున్నారు.ఇప్పటికైనా ఉన్నాతాధికారులు స్పందించి తక్షణమే అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని స్థానికులు కోరుతున్నారు.

# బడంగ్ పేట్‌లో ఉచిత హెల్త్ క్యాంప్







బాలాపూర్ మేజర్ న్యూస్(జూన్ 27): బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నందు శుక్రవారం ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నందు ఆరోగ్య హాస్పిటల్ లయన్స్ క్లబ్ నేతృతంలో కార్పొరేషన్ శానిటేషన్ ఇనిస్పెక్టర్ వంకాయల యాదగిరి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో కంటి పరీక్షలు, అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి ఉచిత మందులు ఇవ్వబడును అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పి సరస్వతి తో పాటు ఇతర అధికారులు బి పి,షుగర్ చెక్ అప్ల చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... కార్పొరేషన్ కార్యాలయంలో వివిధ శాఖల పని చేస్తే ప్రతి ఒక్కరికి హెల్త్ చెకప్ లో జబ్బులు ప్రాథమిక దశలో గుర్తిస్తే త్వరలో కోలుకోవడానికి వీలుంటుందని

ఉచిత వైద్య శిబిరం దోహద పడుతొందనీన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి జిఎఫ్ జాన్ కృపాకర్,డి ఈ వెంకన్న, ఆర్ఓ వేణుగోపాల్ రెడ్డి, మేనేజర్ నాగేశ్వరరావు, టిఎంసి శంకర్, ఈ ఈ మౌనిక, వార్డ్ ఆఫీసర్లు, శానిటేషన్ సిబ్బంది, ఆర్ పీ లు, ఎస్ హెచ్ జీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రావిర్యాల గ్రామములో బిసి కాలనీలో తాగునీటి కొరత



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:27): మండల పరిధిలోని రావీర్యలా గ్రామములో గత వారం రోజులుగా బి సి కాలనీలో నీటికొరత ఏర్పడింది. ఆ విషయం తెలుసుకొన్న ఆ గ్రామానికి చెందిన ధీమా నిలాయ్య నేనున్నానని ముందుకొచ్చి శుక్రవారం నాడు స్వంత కార్చులతో దాదాపు 30. వేల రూపాయ లు వెచ్చించి బోరుమోటర్, పుంపు ను కొనుగోలు చేసి నాడు. అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు తెలిపారు. రాజు దాత పిలిచినిలాయ్యా కు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో బి సి కాలనీలో నీటికొరత ను తిర్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కాలనీ వాసులు, కానీ గ్రామ ప్రజలు కష్టకాలంలో ఉన్నప్పుడు మీలాంటి దాతలు ముందుకు రావడం ఎంతోసంతోషమని ఆయన అన్నారు. మునుముందు నాయకులుగా చెలామణి కావడానికి ఇలాంటి సేవాకార్యక్రమాలు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ భాస్కర్, మాజీ సర్పంచ్ శివ కుమార్, ఉమ్మెంత్యల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కృష్ణా రెడ్డి, కసులబాద్ ఉప సర్పంచ్ ధీమా రాజేష్, నంచేరు రవి, రమేశ్, చంద్రయ్య, తాజొదిన్, సంగమేశ్వర, బ్రమ్మయ్య, శ్రీను, రామకృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

## వచ్యా తండాలో కుక్కల స్వైర విహారంను ఆపండి



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:27): మండల పరిధిలోని వాచ్య తండాలో శుక్రవారం నాడు కుక్కల స్వైర విహారం చేస్తున్నాయి అని ఆ తండా వాసి రాంచరణ్ తెలిపారు.%అ% ఈ రోజు మాతండకి చెందిన ముగ్గురిని కుక్కలు కరిచయని ఆయన తెలిపారు. తండాకు చెందిన నేనవత్ చందర్, హర్షవర్ధన్, సక్రి బై లను తీవ్రంగా గాయలయ్యని ఆయన తెలిపారు. ఏదిఏమైనా స్థానిక అధికారులు స్పందించి మండల పరిధిలోని అన్ని గ్రామాల లో నీ కుక్కల బారినుండి కాపాడాలని కోరారు.